సాక్షి 24|7

పశ్చిమగోదావరి

బుధవారం 23-8-2017

ఆందోళన

2లో

- జాతీయ నాయకుల విగ్రహాలు తొలగించిన అధికారులు
- దళిత సంఘాల నేతల నిరసన, ర్యాలీ

మూతపడిన బ్యాంకులు

నిలిచిన రూ.300 కోట్ల లావాదేవీలు 2లో

అవినీతి అధికారిపై

వేటు



బదిలీ అయిన ఎస్సై కేశవ రావు

- జంగారెడ్డిగూడెం ఎస్సై బదిలీ
- ఎస్పీ రవిప్రకాష్ ఆదేశాలు
- విధుల్లో చేరిన 10 నెలలకే ట్రాన్స్‌ఫర్

సాక్షి ప్రతినిధి, ఏలూరు :

జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ కొరడా ఝుళిపించారు. అవినీతికి పాల్పడుతున్న జంగారెడ్డిగూడెం ఎస్సైపై వేటు వేశారు. అందులో కూడా అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే బదిలీ చేస్తున్నట్లు పేర్కొనడం చర్చనీయాంశం అయింది. తక్షణమే విధుల నుంచి రిలీవ్ అయ్యి జిల్లా స్పెషల్ బ్రాంచి డీఎస్పీకి రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. సీఐ జి.శ్రీనివాసయాదవ్‌ను వెంటనే ఎస్సైని రిలీవ్ చేసి ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌ఓగా సీఐను బాధ్యతలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎస్సై ఎం.కేశవరావు మంగళవారం

మిగతా 2వ పేజీలో ▶

అవినీతి అధికారిపై వేటు

మొదటి పేజీ తరువాయి

విధుల నుంచి రిలీవ్ అయ్యారు. జంగారెడ్డిగూడెంలో విధుల్లో చేరిన 10 నెలలకే అవినీతి ఆరోపణలపై ఎస్సై బదిలీ కావడం గమనార్హం. ఎస్సై కేశవరావు ఆది నుంచి వివాదాస్పదంగానే ఉన్నారు. గతంలో జంగారెడ్డిగూడెం సబ్‌డివిజన్ పరిధిలో ధర్మాజీగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన సమయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ విడుదల చేసిన స్టిక్కర్ల విషయంలో లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దీంతో ఆయన్ను అక్కడి నుంచి వీఆర్‌కు పిలిచారు. ఆ తరువాత వీఆర్ నుంచి డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. ఆ తరువాత డీసీఆర్‌బీ నుంచి జంగారెడ్డిగూడెం బదిలీ చేశారు. ఎస్సై కేశవరావుపై డీజీపీ, డీఐజీ, ఎస్పీకి కూడా పలు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ ఏడాది జనవరిలో శ్రీనివాసపురం కోడిపందాల్లో ఖమ్మం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి గాల్లోకి రివ్వాలర్ కాల్చి కోడి పందాలు ప్రారంభించిన కేసులో లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జంగారెడ్డిగూడెంలో ఒక కర్మాగారం నుంచి లక్ష రూపాయలు తీసుకున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఒక సివిల్ వివాదానికి సంబంధించి ఒక వ్యక్తి నుంచి రూ. 20 వేలు తీసుకోగా, అతనికి న్యాయం చేయకపోవడంతో ఆ వ్యక్తి, డీఐజీ, డీజీపీ, ఎస్పీకి నేరుగా ఫిర్యాదు చేశారు. స్టేషన్‌లో కొంతమంది సిబ్బందిని, కొంతమంది బయట వ్యక్తులను ఏజెంట్‌లుగా నియమించుకుని పెద్దెత్తున వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు, పశువుల వ్యాపారులు, కోడిపందాలు, పేకాట నిర్వాహకుల నుంచి కూడా రోజువారీ మామూళ్ళు వసూలు చేస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. పందుల పెంపకందార్లను కూడా వదలలేదని బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. భార్యభర్తల కేసు స్టేషన్‌కు వస్తే ఇరువర్గాలను కౌన్సెలింగ్ చేయాల్సింది పోయి పెద్దెత్తున వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. ఇక ఇసుక మాఫియా నుంచి ప్రత్యేక వసూళ్ల కోసం కొంత మంది వ్యక్తులను నియమించుకున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల ఒక యువతి తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేస్తే ఆమెపైనే కేసు నమోదు చేశారని జిల్లా ఎస్పీకి ఆ మహిళ ఫిర్యాదుచేయగా, ఎస్పీ దీనిపై విచారణకు కూడా ఆదేశించారు. ఇదిలా ఉండగా ఎస్సై కేశవరావు అవినీతి ఆరోపణలపై బదిలీ అవ్వడాన్ని డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ నిర్ధారించారు. తదుపరి విచారణ జరుగుతున్నట్లు తెలిపారు.


పెనుగొండ తహసీల్దారుతో నల్లి రాజేష్ వాగ్వివాదం



మహార్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

ఆందోళన

- జాతీయ నాయకుల విగ్రహాలు తొలగించిన అధికారులు
- దళిత సంఘాల నేతల నిరసన, ర్యాలీ
- పంచాయతీ తీర్మానం ద్వారా సమస్య పరిష్కారానికి యత్నం

పెనుగొండ :

పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపుపై దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. కూడలిలో గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 14వ తేదీ రాత్రి విప్లవ వీరుడు భగత్ సింగ్, 15వ తేదీన భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ సాయంత్రం మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో వరుసగా విగ్రహాలు వెలుస్తుండడంతో చర్యలు తీసుకోవాలంటూ పంచాయతీ నుంచి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు అందడంతో నిబంధనలు పాటించి విగ్రహాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు, రెవెన్యూ శాఖ, పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా సోమవారం మూడు విగ్రహాలను తొలగించారు. దీంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ప్రారంభమయ్యాయి. మంగళవారం మహార్యాలీకి పిలుపు నిచ్చారు. జిల్లా నలుమూలల నుంచి దళిత సంఘాల నాయకులు భారీగా తరలి వచ్చారు. ఉదయం 10 గంటలకు పెనుగొండ కళాశాల సెంటర్ నుంచి భారీగా ర్యాలీ నిర్వహించి, విగ్రహాలు తొలగించిన ప్రాంతంలో అరగంట పాటు బైఠాయించారు. విగ్రహాలు పునరుద్ధరించాలంటూ నినాదాలు చేశారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా పోలీసులు సంయమనం పాటించారు. అనంతరం ర్యాలీగా పంచాయతీ వద్దకు వెళ్లి నినాదాలు చేసి, తహసీల్దారు కార్యాలయాన్ని ముట్టడించారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావును నిర్బంధించి, సమస్యను పరిష్కరించే వరకూ కదిలేది లేదంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో దళిత సంఘాల నాయకులతో పోలీసులు చర్చలు నిర్వహించారు. చివరకు పంచాయతీ తీర్మానం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని నిర్ణయించి, పంచాయతీ అత్యవసర సమావేశం ద్వారా పునఃప్రతిష్ట చేయించాలని పట్టుబట్టడంతో తహసీల్దారు పంచాయతీకి విగ్రహాల పునః ప్రతిష్టకు తగు చర్యలు తీసుకోవాలంటూ లేఖను అందించారు.

నేడు అత్యవసర సమావేశం

పంచాయతీలో చర్చించి తీర్మానించడానికిగాను బుధవారం పెనుగొండ పంచాయతీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్‌చార్జి కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ తెలిపారు. తీర్మానం కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడంతో దళిత సంఘాల నాయకులు ఆందోళన విరమించి వెనుతిరిగారు. ఈ నిరసనలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు డేవిడ్, బీజేపీ దళిత మోర్చా నాయకుడు కోరం ముసలయ్య, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేన్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గెడ్డం చంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పిడి మోషే, మాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు తిర్రే రవి దేవాలు పాల్గొన్నారు.

తరలి రావాలి

బుధవారం పెనుగొండ పంచాయతీ వద్దకు ఉదయం 9 గంటలకు నియోజకవర్గంలోని దళితులందరూ తరలి రావాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం చంద్రరావులు పిలుపు నిచ్చారు.

పంచాయతీ అత్యవసర సమావేశంలో విగ్రహాల పునఃప్రతిష్టకు తీర్మానం ఆమోదించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే సమాచారం ఇవ్వండి

ఏలూరు(సెంట్రల్) :

ప్రజలు చెడు అలవాటులకు దూరంగా ఉండి, మంచి మార్గంలో నడవాలని నగర సీఐ ఎన్.రాజశేఖర్ సూచించారు. శనివారపుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో త్రీటౌన్ పోలీసులు మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించిన, అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో త్రీటౌన్ ఎస్సై ఎ.పైడిబాబు సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న నగర సీఐ ఎన్.రాజశేఖర్

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 12 మందికి జరిమాన

ఏలూరు(సెంట్రల్) : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 12 మందికి న్యాయస్థానం జరిమాన విధించినట్లు త్రీటౌన్ ఎస్సై ఎ.పైడిబాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం త్రీటౌన్ స్టేషన్ పరిధిలో కొత్త బస్టాండ్, సత్రంపాడు, ఫైర్ స్టేషన్ సెంటర్లలో డ్రైవ్ నిర్వహించగా దీనిలో 12 మంది మద్యం సేవించి వాహనాలు నడపుతూ పట్టుబడ్డారు. మంగళవారం వారిని కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.2 వేలు జరిమాన విధించినట్లు పైడిబాబు తెలిపారు.

మూతపడిన బ్యాంకులు

నిలిచిన రూ.300 కోట్ల లావాదేవీలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా బ్యాంకర్లు మంగళవారం బంద్ పాటించారు. సుమారు 400 వివిధ బ్యాంకులు మూతపడగా రూ.300 కోట్ల ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా బ్యాంక్ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కార్యదర్శి కేజేఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ బ్యాంకుల ప్రైవేటీకరణకు చర్యలు తీసుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. 1968లో బ్యాంకులను జాతీయం చేసే సమయానికి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకుల్లో రూ.3,600 కోట్లు మాత్రమే డిపాజిట్లు ఉండేవని, నేడవి రూ.కోటీ 5 లక్షల కోట్లకు చేరాయని వివరించారు. ఈ నేపథ్యంలో బ్యాంకుల విలీనం ఎందుకని ప్రశ్నించారు. కేంద్రం ఇటీవల పేద మధ్యతరగతి వర్గాల నుంచి ఫీజుల రూపంలో అధికంగా వసూలు చేసి, ఆ మొత్తాన్ని కార్పొరేట్ బ్యాంకుల నష్టాల భర్తీకి వినియోగించడం దారుణమని అన్నారు. జాతీయ బ్యాంకుల్లో దేశ వ్యాప్తంగా రూ.2.76 లక్షల కోట్ల రుణాల బకాయిలు ఉన్నాయని, వాటిలో రూ.1.80 లక్షల కోట్లు 14 మంది వ్యక్తులకు చెందినవి కావడం శోచనీయమని తెలిపారు. ఆ మొండి బకాయిలను వసూలు చేసే దిశగా చర్యలు తీసుకోకుండా పేదలపై భారం వేయడం కేంద్ర ప్రభుత్వ దమననీతికి నిదర్శనమన్నారు. బ్యాంకుల్లో అవసరమైన ఉద్యోగులు లేక ఉన్నవారిపై పని ఒత్తిడి పెరిగిపోయిందని, ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే సెప్టెంబర్‌లో రెండు రోజులు, నవంబర్‌లో రెండు రోజులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.


ఏలూరు స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచి వద్ద ఆందోళన చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికుడి హత్య

- తలపై కిరాతకంగా మోది చంపిన ఉన్మాది
- కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో కలకలం


చిననాగయ్య (ఫైల్)


చిననాగయ్యను హత్యచేసిన ఉన్మాది


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కొవ్వూరు రూరల్ ఎస్సై శ్యాంసుందరరావు

కొవ్వూరు రూరల్: ఎక్కడి నుంచి వచ్చాడో.. ఎందుకు వచ్చాడో తెలియదు కాని ఓ వృద్ధుడిని అతి కిరాతకంగా హత్య చేశాడు ఉన్మాది. చూడటానికి మతిస్థిమితం లేని వ్యక్తిగా కన్పిస్తున్నా దారుణంగా పంచాయతీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న వ్యక్తిని హతమార్చిన ఘటన కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో మంగళవారం వేకువజామున 5.20 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. దీంతో గ్రామంలో కలకలం రేగింది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఐ.పంగిడి శివాలయం వద్ద ఉన్న చెరువుకు పంచాయతీ ఆధ్వర్యంలో వాకింగ్ ట్రాక్ నిర్మించి మొక్కలు నాటారు. సంపూర్ణ పారిశుద్ధ్యంలో భాగంగా అక్కడ ఎవరూ బహిరంగ మలవిసర్జన చేయకుండా పంచాయతీ కాంట్రాక్టు కార్మికుడైన ముప్పిడి చిన నాగయ్య (59)కు పరిశీలనా బాధ్యతలు అప్పగించారు. రోజూలానే మంగళవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో నాగయ్య విధులు నిర్వహించేందుకు అక్కడకు వెళ్లాడు. అదే సమయంలో పలువురు వాకింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాడని వాకింగ్ చేస్తున్న మహిళలు చిన నాగయ్య దృష్టికి తీసుకువచ్చారు. చిన నాగయ్య అతని వద్దకు వెళ్లి ఇక్కడ ఉండకూడదు వెళ్లిపోవాలని సూచించాడు. దీంతో ఆగ్రహించిన ఆ వ్యక్తి నాగయ్యపై దాడికి ఉపక్రమించి అతడిని కిందకు తోసి చేతిలో ఉన్న కర్రతో విచక్షణారహితంగా తలపై మోదాడు. దీంతో నాగయ్య అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. అదే సమయంలో వాకింగు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానిక సర్పంచ్ భర్త పీకే రంగారావు, మరికొందరు ఇక్కడకు చేరుకుని ఉన్మాదిని పట్టుకున్నారు. కొవ్వూరు రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై ఎం. శ్యాంసుందరరావు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. నాగయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే హత్య చేసిన వ్యక్తి ఉన్మాదా.. లేక మతిస్థిమితం కోల్పోయినా వ్యక్తా అనేది తేలాల్సి ఉంది.

15 ఏళ్లుగా ఇదే వృత్తిలో..

ఉన్మాది దాడిలో మృతిచెందిన ముప్పిడి చిన నాగయ్య 15 ఏళ్లుగా ఐ.పంగిడి పంచాయతీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సౌమ్యుడిగా పేరున్న అతను వాకింగు ట్రాక్ వద్ద పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేవాడని స్థానికులు చెబుతున్నారు. చిన నాగయ్యకు భార్య వెంకాయమ్మ, వివాహమైన కుమార్తె మరియమ్మ ఉన్నారు.

గల్లంతైన వేర్వేరు మృతదేహాలు లభ్యం

- తమ్మిలేరులో మత్స్యకారుడు.. ● గోదావరిలో యువకుడు


తమ్మిలేరు జలాశయం వద్ద వాసబోయిన సత్యం మృతదేహం


గోదావరి ఒడ్డున లభించిన కనపర్తి సురేంద్ర మృతదేహం

చింతలపూడి: చేపల వేటకు వెళ్లి గల్లంతైన ప్రగడవరం గ్రామానికి చెందిన మత్స్యకారుడి మృతదేహాన్ని మంగళవారం వెలికితీశారు. చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం సమీపంలోని తమ్మిలేరులో ఆదివారం చేపల వేటకు వెళ్లి వాసబోయిన సత్యం అనే మత్స్యకారుడు గల్లంతైన విషయం తెలిసిందే. మూడురోజులుగా జలాశయంలో మత్స్యకారుడి కోసం గాలించారు. చివరికి మంగళవారం మృతదేహాన్ని కనుగొన్నారు. సీఐ పి.రాజేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ, అగ్నిమాపకశాఖ సిబ్బంది కూడ ప్రాజెక్టు వద్దే ఉండి సత్యం మృతదేహం కోసం వెతికించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. సత్యం మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టంకు తరలించారు. సత్యం మృతితో ప్రగడవరం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. సత్యం కుటుంబానికి చం ద్రన్న బీమాలో రూ.5 లక్షలు పరిహారం అందించనున్నట్టు ఫిషరీస్ అసిస్టెంట్ ఆఫీసర్ టీవీ సుబ్బారావు తెలిపారు.

గోదావరిలో యువకుడి మృతదేహం

కొవ్వూరు: పట్టణంలోని గోష్పాదక్షేత్రంలో ఆదివారం సాయంత్రం గోదావరిలో స్నానానికి దిగి గల్లంతైన గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం విజ్ఞానపురం గ్రామానికి చెందిన కనపర్తి సురేంద్ర (20) అనే యువకుడి మృతదేహం మంగళవారం లభ్యమైంది. కొవ్వూరు ఇసుక ర్యాంపులో నిలిపిన పడవల వద్దకు కొట్టుకువచ్చింది. పడవల నిర్వాహకుల సమాచారం మేరకు పట్టణ ఎస్సై జె.సతీష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సోమవారం గోష్పాదక్షేత్రం స్నానఘట్టం వద్ద జాలర్లు నదిలో వలల సాయంతో గాలించినా ఫలితం లేకపోయింది. చివరికి నదిలో మృతదేహం లభ్యం కావడంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. నదిలో వరద ఉధృతి పెరగడంతో మృతదేహం దిగువకు కొట్టుకుపోయి ఉండవచ్చని భావిస్తున్నారు.

బాలుడి వివరాలు తెలపండి



ఏలూరు (ఆర్ఆర్ పేట): నగరంలోని పెద్ద రైల్వేస్టేషన్‌లో మంగళవారం దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్న సుమారు 12 ఏళ్ల బాలుడిని గుర్తించామని చైల్డ్‌లైన్ డైరెక్టర్ అద్దంకి రాజు ప్రకటనలో తెలిపారు. రైల్వే సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు రైల్వేస్టేషన్‌కు వెళ్లి మానసిక వైకల్యం, మూగ, చెవిటి బాలుడిని గుర్తించి చైల్డ్‌లైన్‌కు తరలించామని పేర్కొన్నారు. అతనికి సంబంధించిన, తల్లిదండ్రుల వివరాలను బాలుడు చెప్పలేకపోతున్నాడని, వివరాలు తెలిసిన వారు చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్ 1098కు గాని 08812-221052 నంబర్‌లో సంప్రదించి బాలుడిని తీసుకువెళ్లవచ్చని సూచించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి దుర్మరణం

తణుకు: తణుకు రైల్వే ఔట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాల్దరి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిమెంట్ రంగు జీన్ ఫ్యాంటు, నలుపు రంగు గళ్ల పొడుగు చేతుల చొక్కా ధరించిన వ్యక్తి మృతదేహాన్ని రైలు పట్టాలపై పోలీసులు గుర్తించారు. మృతదేహం గుర్తుపట్టలేని దశలో నుజ్జునుజ్జు కావడంతో ఆత్మహత్య చేసుకున్నాడా లేక రైలు నుంచి జారిపడి మృతి చెందాడా అనేది తేలాల్సి ఉంది. భీమవరం రైల్వే ఎస్సై ఏవీ ప్రసాదరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని వివరాలు తెలిసిన వారు 92907 04999 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఏసీబీ వలలో ఆర్టీసీ డీఎం

- రూ.5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- నిడదవోలులోని డీఎం ఇంట్లోనూ సోదాలు
- కీలక పత్రాలు స్వాధీనం



నిడదవోలు ఆర్టీసీ డిపోలో డీఎం సుబ్బారావును విచారిస్తున్న ఏసీబీ అధికారులు, డీఎం ఇంట్లో సోదాలు చేస్తున్న దృశ్యం

నిడదవోలు : ఏపీఎస్ఆర్టీసీ నిడదవోలు డిపో మేనేజర్ జీఎల్‌పీవీ సుబ్బారావు మంగళవారం ఏసీబీ అధికారుల వలలో చిక్కారు. డిపో నిర్వహణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లులు మంజూరు విషయంలో డీఎం సుబ్బారావు సొమ్ములు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ కైలా రామకృష్ణరావు ఏసీబీ అధికారులకు సంప్రదించారు. డిపోలో 2016 నుంచి చైతన్య జ్యోతి సంక్షేమ సంఘం అనే ప్రైవేట్ సంస్థ ద్వారా నలుగురు పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. డిపోలో ఉదయం ఇద్దరు, సాయంత్ర వేళలో ఇద్దరు స్వీపర్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఈ ఏడాది మే, జూన్ నెలలకు జీతాలకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ రామకృష్ణారావు బిల్లులు మంజూరు చేయమని పలుమార్లు డీఎంను అడిగారు. ఇందుకు తనకు రూ.5 వేలు ఇవ్వాలని డీఎం సుబ్బారావు డిమాండ్ చేశారు. దీంతో గత్యంతరం లేక కాంట్రాక్టర్ రామకృష్ణారావు ఈనెల 21న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.


పట్టుబడిన రూ.5 వేల నగదు

మధ్యాహ్న వేళ మాటువేసి..

కాంట్రాక్టర్ రామకృష్ణారావు ఫిర్యాదు మేరకు పట్టణానికి మంగళవా రం మధ్యాహ్నాం 12 మంది సభ్యులు ఉన్న ఏసీబీ అధికారులు బృందం వచ్చిం ది. మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో కాంట్రాక్టర్ రామకృష్ణారావు డీఎం చాంబర్‌కు వెళ్లి రూ.5 వేలు ఇస్తుండగా ఆరుగురు ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదేసమయంలో మరో ఆరుగురు ఏసీబీ అధికారులు డీఎం ఇంట్లోనూ సోదాలు చేశారు. ఏసీబీ డీఎస్పీ వి.గోపాలకృష్ణ డీఎం సుబ్బారావు నుంచి రూ.5 వేలు స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా డీఎం సుబ్బారావుకు రూ.2 వేలు లంచం ఇచ్చానని, బిల్లుల మంజూరుకు మళ్లీ సొమ్ములు డిమాండ్ చేశారని కాంట్రాక్టర్ చెబుతున్నారు. డీఎం చాంబర్‌లోని రికార్డులను ఏసీబీ అధికారులు పరిశీలించారు. డీఎం వద్ద స్టేట్‌మెంట్స్ నమోదు చేసుకున్నారు. పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ సమీపంలోని డీఎం సుబ్బారావు ఇంట్లో సోదాలు చేసిన అధికారులు రికార్డులు, బ్యాంకు ఖాతా పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ సీఐలు యూజే విల్సన్, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన లిఫ్ట్

భీమవరం టౌన్: లిఫ్ట్ జారి పడటంతో కార్మికుడు మృతి చెందాడు. భీమవరం పట్టణంలోని ఓ విద్యాసంస్థ ఆవరణలో భవన నిర్మాణ పనులు చేస్తున్నారు. అత్తిలికి చెందిన బాలి లక్ష్మీనారాయణ (60) అనే కార్మికుడు పనిచేస్తుండగా పై నుంచి లిఫ్ట్‌జారి మీద పడడంతో మృతి చెందినట్టు వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ రైటర్ వైవీ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.


భీమవరంలో వరుస చోరీలు

భీమవరం టౌన్: తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగలు తెగబడుతున్నారు. భీమవరం వన్‌టౌన్ పరిధిలో రెండు చోట్ల చోరీలు జరిగాయి. పోలీసుల వివరాల ప్రకారం.. నండూరి వారి వీధికి చెందిన టి.శ్రీనివాసరావు అనే వ్యక్తి సోమవారం తాడేపల్లిగూడెం వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళం పగులకొట్టి ఉంది. బీరువా తెరిచి రూ.65 వేలు విలువైన బంగారు ఆభరణాలను దొంగలు దోచేశారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ రైటర్ వైవీ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన నీలాపు చిన అప్పారావు కుటుంబసభ్యులు 15 రోజుల క్రితం ఇంటికి తాళం వేసి రాజమండ్రి వెళ్లారు. సోమవారం ఇంటి తలుపులు తెరచి ఉండటంతో పొరుగు వారు అప్పారావుకు సమాచారమిచ్చారు. తాళాలు పగులకొట్టి బీరువా తెరచి రూ.40 వేల బంగారు ఆభరణాలు అపహరించారని చిన అప్పారావు కుమారుడు పూర్ణచంద్రరావు ఫిర్యాదు చేసినట్టు వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ వై.వెంకట్రావు మంగళవారం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

స్వర్ణోత్సవ వేళ.. పోటీల మేళా

- రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోటీలు
- గ్రంథాలయ సంస్థ, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ
- పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పోటీలు

భీమడోలు : ఈ ఏడాది రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ స్వర్ణోత్సవ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు ఈ ఏడాది నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం నాటికి 50 ఏళ్ల పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని స్వర్ణోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. స్వర్ణోత్సవాల వేళ.. గతానికి భిన్నంగా గ్రంథాలయ సంస్థ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించనుంది. ఈ ఏడాది నవంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉత్సవాలకు ముందుగా స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని వివిధ పోటీలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెచ్ఎంలకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబందించి సర్క్యులర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ తమ గ్రంథపాలకుల ద్వారా విద్యాశాఖాధికారులకు అందించారు. గ్రంథాలయ సంస్థ, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే పోటీల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెచ్ఎంలకు అకర్షణీయమైన బహుమతులను ప్రకటించింది. జిల్లాలోని గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్–3, జిల్లా కేంద్ర గ్రంథాలయాల పరిధిలోని 73 గ్రంథాలయాల్లో, 3,236 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పోటీలు నిర్వహిస్తారు.

మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు

గతంలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయాల పరిధిలో మాత్రమే నిర్వహించేవారు. అయితే రోజు రోజుకూ గ్రంథాలయాల పట్ల అసక్తి సన్నగిల్లడంతో వాటిని మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న వేళ.. ఇలాంటి పోటీలు లైబ్రరీల బలోపేతానికి దారి తీస్తుందని సంబందిత అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో మండల, జిల్లా స్థాయిల్లో విద్యార్థుల్లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో పలు అంశాలపై పోటీలను నిర్వహిస్తారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో నిర్వహిస్తారు. ఇక్కడ ప్రతిభ కనుబర్చిన విజేతలకు జిల్లా గ్రంథాలయ సంస్థ, పాఠశాల విద్యాశాఖలు సంయుక్తంగా ప్రశంసా పత్రాలను అందజేస్తాయి.



నూతనంగా అధునీకరించిన పూళ్ల తోట వెంకట్రామయ్య మెమోరియల్ శాఖా గ్రంథాలయం



చిన్నారులకు శ్లోకాలు నేర్పుతున్న తెలుగు పండితుడు జటావల్లభుల సాయిరామ్

విద్యార్థులకు: వివిధ స్థాయిల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ట్యాబ్‌లను బహుమతిగా అందిస్తారు. విద్యార్థులను మూడు కేటగిరిలుగా విభజించారు. వారిలో 4, 5 తరగతులను సబ్ జూనియర్‌గా, 6,7 తరగతుల వారిని జూనియర్గా, 8 నుంచి 10వ తరగతుల వారిని సీనియర్స్‌గా విభజించారు.

పాఠశాలలకు:

రాష్ట్రస్థాయి ఉత్తమ పాఠశాల (ఎక్కువ పోటీల్లో ఎక్కువ మంది పాల్గొంటే) మొదటి బహుమతి పొందిన పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే పుస్తకాలు, ద్వితీయ బహుమతి పొందిన పాఠశాలకు రూ.25 వేలు, తృతీయ శ్రేణి సాధించిన పాఠశాలకు రూ.10 వేల విలువ గల పుస్తకాలను అందిస్తారు.

ఉపాధ్యాయులు:

సెకండరీ గ్రేడ్, స్కూలు అసిస్టెంట్లు, గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయులకు మూడు కేటగిరిల్లో పోటీలను నిర్వహిస్తారు.

ఆక్టివిటీ ఇన్‌చార్జి:

పాఠశాల స్థాయిలో ప్రతి నెల మొదటి గురువారం, మూడో గురువారాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఈ పోటీలకు రెండు పీరియడ్లను కేటాయించాలి. ఆక్టివిటీ ఉపాధ్యాయుడిని నియమించి ఆ రోజుల్లో పోటీలు నిర్వహించాలి. ఆ రోజుల్లో సెలవులు వస్తే మరుసటి రోజున జరపాలి. భాషా పండితులతో కలిపి పోటీలను నిర్వహించాలి.

జిల్లాస్థాయిలో

పాఠశాల స్థాయిలో అక్టోబర్ 6న, మండల స్థాయిలో అక్టోబర్ 13, జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న పోటీలు జరుగుతాయి.

రాష్ట్రస్థాయిలో...

రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ 11, 12వ తేదీల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. నవంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో బహుమతులు, ప్రశంసా పత్రాలను అందిస్తారు.

ఏలూరు వాతావరణం

గరిష్టం : 34.0 | కనిష్టం : 27.5

నేడు : పిల్ల గాలులు వీస్తాయి. ఓ మోస్తరు వేడి ఉక్కపోత. ఉదయం, సాయంత్రం, రాత్రి వాతావరణం ఆహ్లాదం. ఆకాశం మేఘావృతం. గరిష్టం 32 డి.సె. కనిష్టం 25 డి.సె.

రేపు : ఓ మోస్తరు గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం. పగలు వేడి, ఉక్కపోత. ఉదయం కూడా ఓ మోస్తరు వేడి వాతావరణం. గరిష్టం 31 డి.సె. కనిష్టం 26 డి.సె.

శుక్రవారం : కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉంది. పిల్ల గాలులు వీయవచ్చు. పగలు వేడి, ఉక్కపోత. ఆకాశం మేఘావృతం. గరిష్టం 31 డి.సె. కనిష్టం 25 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి.
రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి.
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి.
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి.

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి.
వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి.
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి.

రైల్వే సమాచారం

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం నుంచి విజయవాడ వైపు

ట్రైన్‌నెం	పేరు	నుంచి-వరకు	సమయం
12739	గరీబ్‌రథ్	విశాఖపట్నం– సికింద్రాబాద్	00:13
12703	ఫలక్‌నామా	హౌరా – సికింద్రాబాద్	01:09
11020	కోణార్క్	భువనేశ్వర్ – ముంబై(సీఎస్‌టీ)	02:33
67262	పాసింజర్	రాజమండ్రి – విజయవాడ	04:43
57272	పాసింజర్	రాయగడ – విజయవాడ	05: 00
57232	ఫాస్ట్ పాసింజర్	కాకినాడ పోర్ట్ – విజయవాడ	07:11
17206	షిర్డీ ఎక్స్‌ప్రెస్	కాకినాడ–సాయినగర్(సోమ, బుధ, శని)	07:58
12841	కోరమాండల్	హౌరా – చెన్నై సెంట్రల్	08:16
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా– హైదరాబాద్	08:27
12805	జన్మభూమి	విశాఖ – సికింద్రాబాద్	09:56
57258	పాసింజర్	కాకినాడ – తిరుపతి	10:23
17221	లోకమాన్య	కాకినాడ–లోకమాన్య(బుధ,శని)	10:28
17240	సింహాద్రి	విశాఖపట్నం– గుంటూరు	11:29
12803	స్వర్ణజయంతి	విశాఖపట్నం– నిజాముద్దీన్(సోమ, శుక్ర)	11:53
22807	ఏపీ ఎక్స్‌ప్రెస్	సంత్రాగచ్చి– చెన్నై(బుధ, శని)	11:57
12863	యశ్వంత్‌పూర్	హౌరా– యశ్వంత్‌పూర్	14:28
57226	పాసింజర్	విశాఖపట్నం– విజయవాడ	14:41
13351	బొకారో	ధన్‌బాద్ టాటానగర్–అలెప్పీ	15:28
12717	రత్నాచల్	విశాఖపట్నం– విజయవాడ	16:19
18047	అమరావతి	హౌరా–వాస్కోడిగామా(మ,బు,శు,శ)	16:27
18463	ప్రశాంతి	భువనేశ్వర్–బెంగళూరు సిటీ	16:56
17488	తిరుమల	విశాఖపట్నం–తిరుపతి	18:05
12839	మెయిల్	హౌరా – చెన్నై సెంట్రల్	18:16
12842	కోరమాండల్	చెన్నై సెంట్రల్ –హౌరా	18:40
67299	పాసింజర్	రాజమండ్రి–విజయవాడ	18:23
12861	లింక్	విశాఖపట్నం–నిజాముద్దీన్	19:00
12727	గోదావరి	విశాఖపట్నం–హైదరాబాద్	21:28
12737	గౌతమి	కాకినాడ–సికింద్రాబాద్	22:24
12830	సూపర్‌ఫాస్ట్	భువనేశ్వర్ – చెన్నై(గురు)	22:06
18509	నాందేడ్	విశాఖపట్నం–నాందేడ్(మ,బు,శ)	23:20

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

కొబ్బరి ధరలు పాలకొల్లు



పాత కాయ
(వెయ్యింటికి) రూ. 10,000

కొత్త కాయ
(వెయ్యింటికి) రూ. 9,000



నిర్లక్ష్యానికి నిలువుటద్దం!



పెదమల్లంలో ఓ విద్యుత్ స్తంభం ఇలా



మర్రిమూలలో రక్షణ కరువైన ట్రాన్స్‌ఫార్మర్



పుచ్చల్లంకలో ట్రాన్స్‌ఫార్మర్‌ను కమ్మేసిన పిచ్చిమొక్కలు

- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలను కమ్మేసిన పిచ్చిమొక్కలు
- మర్రిమూలలో ప్రమాదభరితంగా ట్రాన్స్‌ఫార్మర్

ఆచంట :

విద్యుత్ శాఖ ట్రాన్స్‌పార్మర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తోంది. నెలలో రెండు సార్లు లైన్ క్లియరెన్స్ పేరుతో మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపివేసి విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే చర్యలు తూతూ మంత్రంగానే ఉంటున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు, విద్యుత్ స్తంభాల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తోంది ఆశాఖ. అయోధ్యలంక పంచాయతీ మర్రి మూలలో ట్రాన్స్‌పార్మర్‌ను జనసంచారం అధికంగా ఉండే చోట చిన్నారులకు అందే ఎత్తులో ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం వాపోతున్నారు. ఇదే పంచాయతీ పరిధి పుచ్చల్లంక, పెదమల్లం గ్రామంలోని ట్రాన్స్‌పార్మర్లు చుట్టూ పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. దీంతో అయా గ్రామాల్లో తరచూ విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడుతోందని వారు ఆవేదన చెందుతున్నారు. పలు చోట్ల విద్యుత్ స్తంభాలను పాదులు అల్లేసినా పట్టించుకోవటం లేదు. పలు చోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకుతున్నా తొలగించటం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ సిబ్బంది స్పందించి విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని, మర్రిమూలలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కనీసం కంచె కూడా వేయలేదు



మా గ్రామంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంగా ఉంది. నిత్యం గ్రామస్తులు సంచరించే ప్రాంతంలో ఎటువంటి రక్షణ లేకుండా చేతికి అందే ఎత్తులో ఏర్పాటు చేశారు. కనీసం చుట్టూ కంచె కూడా వేయలేదు. తక్షణమే విద్యుత్ శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలి.

– గొల్లపల్లి బాలకృష్ణ, మర్రిమూల

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



పెనుగొండలో ఉపాధ్యాయుల ధర్నా

పెనుగొండ : కంట్రిబ్యూటరీ పెన్సన విధానం రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు మంగళవారం పెనుగొండలో ధర్నా చేశాయి. ఏపీ సీపీఎస్ఈఏ పెనుగొండ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ఉపాధ్యాయ సంఘాలు యూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్ మద్దతు ప్రకటించాయి. నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు అభద్రతా భావన కలిగిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తోందన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న అమరావతిలో మిలియన్ మార్చ్, మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మిలియన్ మార్చ్ విజయవంతానికి సన్నాహకంగా ర్యాలీ నిర్వహించామన్నారు. ఉద్యోగులంతా కలిసి రావాలని కోరారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి



పెనుగొండ ఎస్వీకేపీ గరల్స్ హైస్కూల్ విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మానవత సభ్యులు

పెనుగొండ : పెనుగొండ, ఆచంట, పెనుమంట్ర మండలాల పరిధిలో మానవత అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సంస్థ మనుగడకు సహకరించాలని పెనుగొండ మానవత అధ్యక్షుడు డాక్టర్ వైవీవీ అప్పారావు కోరారు.మానవత వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్వీకేపీ అండ్ ఎస్కేవీఆర్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ కిట్స్ పంపిణీ చేశారు. అప్పారావు మాట్లాడుతూ సభ్యులు, దాతల సహకారంతో సంస్థను ప్రగతి పథంలో నడిపించేందుకు శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మానవత మండల చైర్మన్ కాకర శశికుమార్, కన్వీనర్ సీఎస్ ఆనంద్‌కుమార్, కార్యదర్శి టి.దొరబాబు, కోశాధికారి షేక్ బాబన్ సాహెబ్, డైరెక్టర్లు కె.నరేంద్ర రెడ్డి, టి.రమేష్, కేవీ సురేష్‌బాబు, బీహెచ్ జవహర్‌రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.సుభాషిణి పాల్గొన్నారు.

మైక్‌కు పోలీసుల అనుమతి తప్పనిసరి

ఆచంట : గణపతి నవరాత్రుల సందర్భంగా మండపాలు ఏర్పాటుచేసే నిర్వాహకులు మైక్ వినియోగించాలంటే అనుమతి తప్పనిసరని ఎస్సై ఎజీఎస్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్తకులు తమ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రయాణీకులకు ఇబ్బందులు కలిగించేలా ఇసుక, కంకర వగైరాలు రోడ్లపై వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

శిక్షణ తరగతుల నిర్వహణ జీవో జారీపై హర్షం

పెనుగొండ : రాష్ట్రంలోని ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ తరగతులు నిర్వహించి, ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల పీఎంపీ అసోషియేషన్ పెనుగొండ యూనిట్ హర్షం వ్యక్తం చేసింది. హర్షం వ్యక్తం చేసిన వారిలో సంఘం అధ్యక్షుడు ఎన్‌కేవీఎస్ఎస్ నారాయణ, కార్యదర్శి ఎస్‌కే బాబన్ సాహెబ్, సంఘ సభ్యులు ఉన్నారు.

కాపులను బీసీ జాబితాలో చేర్చొద్దు

ఆల్ ఇండియా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి డిమాండ్



మార్టేరులో కరపత్రాలు విడుదల చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం సభ్యులు

పెనుగొండ : రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్న బలహీనవర్గాలను అయోమయానికి గురిచేస్తూ కాపులను బీసీలలో చేరుస్తామనే యోచనతో ముందుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఆలోచన మార్చుకోవాలని ఆల్ ఇండియా బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మార్టేరులో మంగళవారం బీసీ సంక్షేమ సదస్సు నిర్వహించారు. గూడూరి మాట్లాడుతూ కాపులను ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీ జాబితాలో చేర్చవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 140 బీసీ కులాలు ఐక్యతతో పోరాటం చేయకపోతే తినటానికి తిండి, ఉండడానికి ఇల్లు కూడా లేకుండా ప్రభుత్వం చేస్తుందన్నారు. స్వతంత్యం వచ్చిన నాటి నుంచి సక్రమంగా రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే బలహీన వర్గాలకు ఈ గతి పట్టేదికాదన్నారు. రుణాలు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి, దరఖాస్తు చేసుకున్నాక నిలుపుదల చేయమంటూ ముఖ్యమంత్రి అనడానికి కారణాలు చెప్పాలన్నారు. ఎస్సీలకు, కాపులకు ఒక న్యాయం, బీసీలకు మరో న్యాయం ఇదీ ముఖ్యమంత్రి తీరన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు జాతీయ హోదా కల్పిస్తూ బిల్ పాస్ చేసిందని, ఆ బిల్లు రాజ్యసభకు వచ్చినపుడు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు తోట సీతారామలక్ష్మి, సీఎం రమేష్‌లు ఓటింగ్‌కు వెళ్లకుండా ఆపి బీసీలకు తీరని అన్యాయం చేశారన్నారు. దీనికి ప్రతీకారంగా టీడీపీకి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖ కేటాయించాలని,శ అత్యున్నత సర్వీసుల్లో ఓబీసీ రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కరపత్రాలు విడుదల చేసారు. పరిసర ప్రాంతాలకు చెందిన బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ మెరైన్ కన్సల్టెన్సీ: షిప్‌లో(మర్చంట్‌నేవీ)జాబ్ చేయటం కోసం గైడెన్స్ ఇవ్వబడును.Q:మెకానికల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్. ఇంటర్ M.P.C లో 60% మార్క్స్, I.T.I ఫిట్టర్ , 10th సంప్ర॥81799 91541 [P-856017]

■ A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All) వన్ సిట్టింగ్ (Disc.). ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc (All) & MBA డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

HOTEL MANAGEMENT COURSE

■ మీరు 10th/ఇంటర్ పాస్/ఫెయిల్! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, Vizag. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]

Real Estate

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 95051 83218 [B-388]

■ విజయవాడకి 15 కి.మీ.లో జి.కొండూరు + మైలవరంలో నూతన ప్లాట్లు గజం 3,500/– ప్లాట్ బుక్ చేసుకున్న వారికి రిజి. ఫ్రీ. వాయిదాల పద్ధతిలో కూడా ప్లాట్లు కలవు. ✆ 9676890776 [B-599190]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856318]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

HEALTH CARE

■ బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

BUSINESS OFFER

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ రూ.75000/– లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]

Wanted

■ ఏలూరు నందు గల బధిరిల పాఠశాల హాస్టల్ నందు పనిచేయుటకు లేడీ టీచర్స్ కావలెను. సంప్రదించండి: 99486 00642. [P- 856317]

■ గోపాలపురం మండలం గుడ్డిగూడెంలో మెహర్ శ్రీయు.పి.స్కూల్ నందు పనిచేయుటకు అనుభజ్ఞులైన తెలుగు, ఇంగ్లీష్, సోషల్, మాథ్స్ సబ్జెక్టులు బోధించుటకు టీచర్స్ కావలెను. 95508 06466. [P- 601799]

■ హైదరాబాద్‌లో ముసలి వారికి మంచన ఉన్నవారికి 24గం॥లు సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం + వసతి + జీతం సంప్రదించండి : 91216 39596, 90630 10428. [P- 601798]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ 10th, ఇంటర్, ఆపైన చదివిన వారికి MNC కంపెనీలో జాబ్స్ (Males) Age : 18-26 నెలకు మంచి సంపాదన. రూం, ఫుడ్ ఫ్రీ. ✆ 74166 37956 [B-0063]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 – 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు నిడదవోలు, జంగారెడ్డిగూడెం, భీమడోలులలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, మంచిజీతం + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పైప్రాంతాలవారికి ప్రాధాన్యత. ✆ 83675 56999, 80961 85999 [B-575]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

లిల్లీ తోటలకు తెగుళ్ల తాకిడి



కాకరపర్రులో తెగుళ్లు సోకిన లిల్లీ తోట, (అంతరచిత్రం) ఎస్.నీలిమ, ఉద్యానవన అధికారిణి, తణుకు

పెరవలి:

జిల్లాలో లిల్లీపూలను 300 ఎకరాల్లో పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు, కొవ్వూరు, నల్లజర్ల మండలాల్లో సాగు చేస్తున్నారు. వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉండటంతో ఈ పంటకు వివిధ రకాల తెగుళ్ల వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా మచ్చతెగులు, పిండినల్లి, తామర పురుగులు, మొగ్గ తొలుచుపురుగు, నిమటోడులు వంటివి పంటను ఆశించాయి. ఈ తెగుళ్ల నివారణ, ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి తణుకు ఉద్యానవన అధికారిణి ఎస్.నీలిమ వివరించారు.

ఆకుమచ్చ తెగులు

లిల్లీపూల ఆకులపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉంటే ఆకు చివరి భాగం నుంచి దుబ్బు వరకు వ్యాపించి మాడిపోతాయి. దీంతో ఆకులు ఎండిపోయి ఒడిలిపోతాయి.

నివారణ చర్యలు

ఈ తెగులు అధికంగా ఉంటే పంట మొత్తం పాడైపోతుంది. దీని నివారణకు మాంకోజెబ్ 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పిండినల్లి (మీల్‌బగ్)

ఈ తెగులు లిల్లీదుబ్బు మొదలు నుంచి ప్రారంభమై ఆకులకు ఆశిస్తుంది. ఈ పురుగు పిండి వంటి పదార్థాన్ని వదలడం వల్ల తెల్లగా కనిపిస్తుంది. ఈ పదార్థంలో నల్లిపురుగులు ఉండి ఆకుల్లో రసాన్ని పీల్చివేస్తాయి. దీంతో ఆకులు ఎండిపోయి దుబ్బు చనిపోతుంది. దీని నివారణకు ఎసిటామీప్రిడ్ 40 గ్రాములు లేదా డైమిథోయేట్ 3 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే నివారణ అవుతుంది.

మొగ్గ తొలుచు పురుగులు

మొగ్గతొలిచే పురుగులు పుష్పగుచ్ఛాన్ని ఆశించి పువ్వులకు రంధ్రాలు చేసి లోపలకు వెళ్తాయి. అక్కడ కణజాలాన్ని తినివేయడంతో మొగ్గలు వాడిపోతాయి. చిన్న పుష్ప గుచ్ఛాన్ని ఈ పురుగులు ఆశిస్తే మొగ్గలు విచ్చుకోకుండా ఎదుగుదల నిలిచిపోయి గుచ్ఛం అలాగే ఉండిపోతుంది. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఈ గుచ్ఛాలు వాడిపోయి విరిగిపోతాయి. దీని నివారణకు ఒక గ్రాము ఎసిఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.



తెగులు సోకి విచ్చుకోని అంకురం



మొగ్గతొలుచు పురుగు ఆశించి ఎండిపోయిన పుష్పగుచ్ఛం

పురుగుల ఉధృతి

లిల్లీ తోటలపై తామర, పేనుబంక పురుగులు ఎక్కువగా ఆశిస్తాయి. రసం పీల్చే పురుగుల నివారణకు డైమిథోయేట్ 2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. వాతావరణ పరిస్థితులను అనుసరించి కాండం కుళ్లు, మొగ్గ కుళ్లు తెగుళ్ల ఆశించే అవకాశం ఉంటుంది. దీని నివారణకు కార్బండజిమ్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఇలా క్రమం తప్పకుండా సస్యరక్షణ చర్యలు చేపడితే రైతులు నాణ్యమైన పూలను పొందవచ్చని వివరించారు.

ఎరువుల యాజమాన్యం

సేంద్రియ ఎరువులతో పాటు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను ఎకరానికి 80 కిలోల చొప్పున వేయాలి. నత్రజని ఎరువును 3 దఫాలుగా దుంపలు నాటిన 30, 60, 90 రోజులకు వేయాలి. నీటి తడులు అవసరం మేరకు 7–10 రోజులకు ఒకసారి పెట్టాలి. ఈ విధంగా సాగు చేస్తే మొక్కలు బలంగా ఎదిగి ఎకరాకు 60 వేల నుంచి 70 వేలు పుష్పగుచ్ఛాలు వచ్చి 3 నుంచి 7 టన్నుల పూల దిగుబడి వస్తుందని వెల్లడించారు.

కలవరపెడుతున్న కలుపు

భీమవరం (ప్రకాశం చౌక్): వరి రైతుల్లో కలుపు కలవరం మొదలైంది. భీమవరం వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండలాల్లో కలుపు విజృంభించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కలుపు నివారణకు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కలుపు ఎక్కువ ఉండడంతో రైతులు కూలీలను పెట్టి తీయిస్తున్నారు. దీనివల్ల ఎకరాకు రూ.1200 నుంచి రూ.2 వేలు అధికంగా ఖర్చవుతోందని వాపోతున్నారు. దీనికి తోడు ఎలుకల బెడత కూడా అధికంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

కలుపు నివారణ చర్యలు ఇలా..

వరిలో కలుపు నివారణకు చర్యల గురించి భీమవరం వ్యవసాయ అధికారి జి.నారాయణరావు వివరించారు. నాట్లు వేసిన 15 నుంచి 20 రోజులు దాటిన తర్వాత కలుపు వ్యాప్తి ఎక్కువగా ఉంటే నివారణకు నామిగోల్డ్ మందు ఎకరాకు 80 ఎంఎల్ పిచికారీ చేయాలని తెలిపారు. లేదా ఆల్‌మిక్స్ మందును ఎకరానికి 10 ఎంఎల్ పిచికారీ చేయడం వల్ల పంటకు నష్టం కలగకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. ఎప్పటికప్పుడు పొలం గట్లు శుభ్రం చేసుకోవాలని రైతులకు సూచించారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

ఇరగవరం: రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధిస్తారని మార్టేరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎంవీ రమేష్ అన్నారు. ఇరగవరం మండలం యర్రాయి చెరువు, కొత్తపాడు గ్రామాల్లో నిర్వహించిన చంద్రన్న రైతు క్షేత్రం శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షలను అనుసరించి ఎరువులను వేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జుత్తిగ వేంకటేశ్వరరావు, వ్యవసాయాధికారి కె.రాజేంద్రప్రసాద్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



భీమవరంలో ఓ పొలంలో కలుపు తీస్తున్న రైతులు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ మెరైన్ కన్సల్టెన్సీ: షిప్‌లో(మర్చంట్‌నేవీ)జాబ్ చేయటం కోసం గైడెన్స్ ఇవ్వబడును.Q:మెకానికల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్. ఇంటర్ M.P.C లో 60% మార్క్స్, I.T.I ఫిట్టర్ , 10th సంప్ర॥81799 91541 [P-856017]

■ A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All) వన్ సిట్టింగ్ (Disc.). ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc (All) & MBA డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

HOTEL MANAGEMENT COURSE

■ మీరు 10th/ఇంటర్ పాస్/ఫెయిల్! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, Vizag. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]

Real Estate

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 95051 83218 [B-388]

■ విజయవాడకి 15 కి.మీ.లో జి.కొండూరు + మైలవరంలో నూతన ప్లాట్లు గజం 3,500/- ప్లాట్ బుక్ చేసుకున్న వారికి రిజి. ఫ్రీ. వాయిదాల పద్ధతిలో కూడా ప్లాట్లు కలవు. ✆ 9676890776 [B-599190]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856318]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

HEALTH CARE

■ బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

BUSINESS OFFER

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ రూ.75000/- లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]

Wanted

■ ఏలూరు నందు గల బధిరిల పాఠశాల హాస్టల్ నందు పనిచేయుటకు లేడి టీచర్స్ కావలెను. సంప్రదించండి: 99486 00642. [P- 856317]

■ గోపాలపురం మండలం గుడ్డిగూడెంలో మెహర్ శ్రీయు.పి.స్కూల్ నందు పనిచేయుటకు అనుభజ్ఞులైన తెలుగు, ఇంగ్లీష్, సోషల్, మాథ్స్ సబ్జెక్టులు బోధించుటకు టీచర్స్ కావలెను. 95508 06466. [P- 601799]

■ హైదరాబాద్‌లో ముసలి వారికి మంచన ఉన్నవారికి 24గం॥లు సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం + వసతి + జీతం సంప్రదించండి : 91216 39596, 90630 10428. [P- 601798]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ 10th, ఇంటర్, ఆపైన చదివిన వారికి MNC కంపెనీలో జాబ్స్ (Males) Age : 18-26 నెలకు మంచి సంపాదన. రూం, ఫుడ్ ఫ్రీ. ✆ 74166 37956 [B-0063]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 - 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు నిడదవోలు, జంగారెడ్డిగూడెం, భీమడోలులలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, మంచిజీతం + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పైప్రాంతాలవారికి ప్రాధాన్యత. ✆ 83675 56999, 80961 85999 [B-575]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కష్టపడి అగ్రస్థానానికి ఎదిగిన చిరంజీవి


చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మంత్రి మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని తదితరులు

తాడేపల్లిగూడెం(తాలూకా ఆఫీస్ సెంటర్) : కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని తన స్వయంకృషితో సినీరంగంలో అగ్రస్థానానికి ఎదిగిన సినీ హీరో, పద్మభూషణ, మెగాస్టార్ చిరంజీవి అని మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం స్థానిక కాపు కల్యాణ మండపం వద్ద చిరంజీవి 62వ పుట్టిన రోజు వేడకలను కాపునాడు, శ్రీకృష్ణదేవరాయల ట్రస్ట్, సేవా సమితి, కాపు యువత, కాపు మహిళ, ఈలి నాని అభిమానులు ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ దేవరాయల వెల్ఫేర్ ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు నంధ్యాల కృష్ణమూర్తి, కాపునాడు పట్టణ అధ్యక్షుడు మాకా శ్రీనివాసరావు, మునిసిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ, కాపు యువత మారిశెట్టి అజయ్, కాపు మహిళా జిల్లా అధ్యక్షురాలు కొత్తపల్లి సుబ్బలక్ష్మి నేతృత్వంలో మంత్రి మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని కేక్ కట్ చేశారు. కాపు కల్యాణ మండపం అభివృద్ధికి చిరంజీవి ద్వారా రూ.25 లక్షలు తీసుకువచ్చిన మాజీ ఎమ్మెల్యే ఈలి నానిని అభినందించారు. కాపు కల్యాణ మండపంలో అభివృద్ధి పనుల కోసం చిరంజీవి కేటాయించిన రూ.25 లక్షల చెక్కును ఈలి నాని మంత్రి చేతుల మీదుగా నంధ్యాల కృష్ణమూర్తికి అందజేశారు. యెగ్గిన నాగబాబు, పసల అచ్యుతం, మారిశెట్టి సుబ్బారావు, తాటికాయల వీరన్న, పాలూరి వెంకటేశ్వరరావు, వీర్ల గోవింద్, దుర్గా రామచంద్రరావు పాల్గొన్నారు. బలుసులమ్మ ఆలయంలో చిరంజీవి క్షేమం కోరుతూ శ్రీరంగం అంజిబాబు, పాతూరు యూత్ నాయకులు పూజలు చేశారు. కాపు యువత అధ్యక్షుడు మారిశెట్టి అజయబాబు నేతృత్వంలో కాపు కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

పెంటపాడు : ప్రత్తిపాడులో చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం పేదలకు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. గట్టు గోపీకృష్ణ, శ్రీకృష్ణదేవరాయ యువ జన సేవా సంఘం అధ్యక్షుడు చెరుకూరిజగన్ పాల్గొన్నారు.

24న ప్రైవేట్ విద్యా సంస్థల రాష్ట్ర బంద్

తాడేపల్లిగూడెం(తాలూకా ఆఫీస్ సెంటర్) : అపుస్మా తాడేపల్లిగూడెం జోన్ సర్వసభ్య సమావేశం ఎయిర్‌స్ట్రిప్ వద్ద మంగళవారం లయన్స్‌క్లబ్ హాలులో నిర్వహిచారు. సభకు గూడెం జోన్ అధ్యక్షుడు జంగా శ్రీనివాస రామ్‌రాయ్ అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల పరిరక్షణ చట్టం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 24 గురువారం రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్ చేస్తున్నామని, ఏలూరులో విద్యా సంస్థల అధిపతులు, ఉపాధ్యాయులతో సుమారు 5 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. అపుస్మా రాష్ట్ర కోశాధికారి జంగా బాలాజీ మాట్లాడుతూ కర్నూలులో విద్యార్థి సంఘం నాయకులు ప్రయివేట్ సంస్థలు యాజమాన్యంపై చేసిన దాడిని అమానుషమని పేర్కొన్నారు. అపుస్మా నాయకులు అత్తింటి వీర వెంకట సుబ్బరాజు, కార్యదర్శి గుణ్ణం చిరంజీవి, కోశాధికారి పచ్చిపాల శివశంకర్, గంధం ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ఎస్ఎన్ రెడ్డి, సుధీర్ కుమార్ రాజు, సుంకర శ్రీనివాస్, బొలిశెట్టి రాజేష్, కొడాలి రాకేష్, అత్తిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీవీఆర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

తాడేపల్లిగూడెం రూరల్ : పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో మంగళవారం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకటరామారావు 59వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత బుద్దాల వెంకటరామారావు కేక్ కట్ చేయగా, ఆయన అభిమానులు, కళాకారులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.పేద కళాకారులకు ఆర్థిక సత్కారం నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు యెగ్గిన నాగబాబు, మారిశెట్టి సుబ్బారావు, కాపు యువత పట్టణాధ్యక్షులు మారిశెట్టి అజయ్, ఆళ్ల శ్రీనివాస్, పీటీ వెంకన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యడ్లపల్లి మురళీకృష్ణ, పాత్రికేయులు పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాహనం ఢీకొని యువకుడి మృతి

తాడేపల్లిగూడెం రూరల్ : వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన కుంచనపల్లి హైవేపై మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుందని రూరల్ పోలీసులు తెలిపారు. విశాఖ జిల్లా ఆరికిలోవ వెళ్లి తిరిగి స్వగ్రామం కృష్ణాజిల్లా తూర్పులంక పల్లి వెళ్తుండగా కుంచనపల్లి హైవేపై డీజిల్ అయిపోవడంతో కారు ఆగిపోయింది. తొండ్రు కృపాసాగర్ (23) కారు దిగి వెనుక వస్తున్న వాహనాలను ఆపేందుకు ప్రయత్నించగా ఓవాహనం వేగంగా ఢీకొంది. కృపాసాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న రోశమ్మ, విజయకుమారి క్షేమంగా ఉన్నారు. మృతుడి తల్లి తొండ్రు రోశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై బి.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభ్యసన స్థాయి మెరుగుపర్చాలి

తాడేపల్లిగూడెం రూరల్ : విద్యార్థుల్లో అభ్యసన స్థాయిని మెరుగుపర్చాలని గూడెం ఎంఈఓ వి.హనుమ అన్నారు. చినతాడేపల్లి ప్రాథమిక పాఠశాల, కొమ్ముగూడెం జిల్లా పరిషత్ హైస్కూలు, తాడేపల్లిగూడెంలోని 22వ వార్డు ఈవీఎం హైస్కూలు, ప్రాథమిక పాఠశాలల్లో సవరణాత్మక బోధన తరగతులను పరిశీలించారు. 106మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాసవి సరస్వతి పథకంలో పుస్తకాల పంపిణీ

తాడేపల్లిగూడెం(తాలూకా ఆఫీస్ సెంటర్) : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి సరస్వతి పథకంలో భాగంగా 31వ వార్డు, 6వ వార్డులోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో 150 మంది విద్యార్థులకు కౌన్సిలర్ మారం వెంకటేశ్వరరా వు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఒబిలిశెట్టి నటరాజ్ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. పెదతాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులకు, ప్రకాశ్‌రావు పాలెం స్కూల్‌లో 400 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా వాసవి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గ్రంధి సత్యనారాయణ, సెక్రటరీ చలంచర్ల సుబ్బారావు, సీహెచ్ఎస్ఎన్ మూర్తి, డైరక్టర్ చక్కా అప్పారావు, వైద్య నిపుణులు చిట్యాల సురేంద్ర, నార్ని భావాజీ, వాసవి క్లబ్ అధ్యక్షుడు నున్న చైతన్య, సెక్రటరీ ఎం.సుబ్రహ్మణ్యం, కోశాధికారి బి.విశ్వనాథం, ఎన్‌బీటీ సుందరరావు, ఎం.ఆకాష్ పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 28 మంది ఎంపిక

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం మండల సమాఖ్య భవనంలో మంగళవారం అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఏఎన్ఎం, జిఎన్ఎం, బిఎస్సీ నర్సింగ్ కోర్సులు పూర్తి చేసిన మొత్తం 114మంది విద్యార్థినులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఏఎన్ఎం పోస్టులకు 12, జీఎన్ఎం ఒకరు, బీఎస్సీ నర్సింగ్‌కు 15మంది వెరసి 28మందిని ఎంపిక చేశారు. మండల సమాఖ్య ఏపీఎం ఇ.శ్రీనివాసరావు, అపోలో హెచ్‌ఆర్ మేనేజర్లు రవి, వంశీ, కోఆర్డినేటర్ వాసులు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ఇంటర్నెట్ వినియోగంపై స్వల్పకాలిక కోర్సులు

తాడేపల్లిగూడెం(తాలూకా ఆఫీస్ సెంటర్) : ప్రథమ్ కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో ఆగస్టు 28 నుంచి ఇంటర్నెట్ వినియోగంపై రెండు వారాల కాల పరిమితి గల కోర్సులను ప్రారంభిస్తున్నట్లు కేంద్రం నిర్వాహకులు డి.సోమసుందర్ మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు రెండు బ్యాచీలుగా నిర్వహిస్తామన్నారు.వివరా లకు సిపాయి పేట, భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయంలోని శిక్షణ కేంద్రంలో లేదా ఫోన్ 98660 74026 నంబరులో సంప్రదించాలని సూచించారు.

- భీమవరంలో ఆగని సమరం
- మహిళల రాస్తారోకో
- స్తంభించిన ట్రాఫిక్
- నేడు మహాధర్నాకు పిలుపు



భీమవరంలో మద్యం దుకాణం తొలగించాలంటూ రాస్తారోకో చేస్తున్న మహిళలు

మద్యంపై పోరు ఉధృతం

భీమవరం టౌన్: భీమవరం పట్టణంలో మద్యంపై పోరు ఉధృతమవుతోంది. రెస్ట్‌హౌస్‌రోడ్డు శివారు గంగానమ్మ గుడి, ఆంజనేయస్వామి గుడి సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ మహిళలు మంగళవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ స్తంభించింది. విశ్వహిందూ పరిషత్, బీజేపీ, సీపీఎం నాయకులు మహిళల ఆందోళనకు మద్దతు పలుకుతూ ధర్నాలో పాల్గొన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఒక మద్యం దుకాణం ఉండడంతో దానిని తొలగించాలని గతంలో స్థానికులు ఆందోళన చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టనట్లు వ్యవహరించారు. ఇప్పుడు కొత్తగా మరో మద్యం దుకాణం ఈ ప్రాంతంలోనే ఏర్పాటు చేయడంతో మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు

మూడు ప్రముఖ విద్యాసంస్థలకు వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగించే ఈ రోడ్డులో రెండు ఆలయాల సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటుకు ఎక్సైజ్‌శాఖ అధికారులు అనుమతి ఇవ్వడం, ప్రజాప్రతినిధులు పట్టనట్టు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తరపున కొందరు మధ్యవర్తులు సమస్యను రాజీచేసేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. మధ్యవర్తులు చర్చలకు ఆహ్వానించగా జాలర్ల సంఘం ప్రతినిధులు తిరస్కరించారు. జాలర్ల ఆరాధ్యదైవం గంగానమ్మ గుడి ఎదురుగా మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వడంతో జాలర్ల మహిళలు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధపడుతున్నారు.

భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి

సోమవారం ధర్నా చేపట్టిన మహిళలు రెండో రోజు ధర్నా, రాస్తారోకోలతో తమ నిరసనను తీవ్రతరం చేశారు. విద్యాసంస్థలకు వెళ్లే దారిలో మద్యం దుకాణాలు విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసేదిగా కనిపిస్తున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే తాగి రోడ్లకు అడ్డంగా పడుతుండటంతో ఆలయాలు ఉన్న ప్రాంతంలో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ది.భీమవరం ఫిషర్‌మేన్ కో–ఆపరేటివ్ సొసైటీ, జాలర్ల సంఘం ఇక్కడ మద్యం దుకాణాలను నిరసిస్తూ బుధవారం చేపల మార్కెట్ బంద్‌కు పిలుపునిచ్చింది. చేపల మార్కెట్ వద్ద బంద్ బ్యానర్లను ఏర్పాటు చేశారు.

నేడు భారీ ధర్నా

పంచారామ క్షేత్రం సోమారామం సమీపంలో వరుసగా మూడు మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ భక్తులు కూడా బుధవారం భారీ ధర్నాకు పిలుపునిచ్చారు. మహిళల రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించారు. జాలర్ల మహిళా సంఘం అధ్యక్షురాలు కరుకు కొండమ్మ, కార్యదర్శి కొక్కిరి లక్ష్మి, కాసారపు వరలక్ష్మి, కుమారి, దుర్గ, జాలర్ల సంఘం అధ్యక్షుడు కరకు పోతురాజు, కార్యదర్శి మోదురాజు, సొసైటీ అధ్యక్షుడు రిట్టా శ్రీను, కార్యదర్శి కరుకు ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు కొక్కిరి గురుమూర్తి విశ్వహిందూ పరిషత్ నాయకుడు గంటా హరి, బీజేపీ నాయకుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, సీపీఎం నాయకులు ఎం.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

నిలకడగా గోదావరి వరద

- 2,45,090 క్యూసెక్కుల నీరు సముద్రంలోకి..
- పశ్చిమ డెల్టాకు నీటి విడుదల కుదింపు


ధవళేశ్వరం ఆనకట్ట నుంచి సముద్రంలోకి విడిచిపెడుతున్న వరద

కొవ్వూరు: గోదావరిలో వరద నిలకడగా కొనసాగుతోంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద మంగళవారం సాయంత్రం 10.80 అడుగులు నమోదైంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు నీటి విడుదల తగ్గించారు. సోమవారం 10,400 క్యూసెక్కులు విడిచిపెట్టగా మంగళవారం 9,200 క్యూసెక్కులకు కుదించారు. తూర్పుడెల్టాకు 4,100, సెంట్రల్ డెల్టాకు 2,100, పశ్చిమ డెల్టాకు 3 వేల క్యూసెక్కుల చొప్పున సాగునీరు అందిస్తున్నారు. మిగిలిన 2,45,090 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెడుతున్నారు.

పశ్చిమ డెల్టాకు 3 వేల క్యూసెక్కులు

పశ్చిమ డెల్టాకు నీటి విడుదలను అధికారులు కుదించారు. మంగళవారం సాయంత్రం నుంచి 3 వేల క్యూసెక్కులు నీరు వదులుతున్నారు. జీ అండ్ వీ కెనాల్‌కు 489, నరసాపురం కాలువకు 1,534, ఉండి కాలువకు 997, ఏలూరు కెనాల్‌కు 693, అత్తిలి కాలువకు 267 క్యూసెక్కులు చొప్పున సాగునీరు విడుదల చేస్తున్నారు.

లారీ ఢీకొని యువకుడు మృతి


ప్రమాదంలో మృతిచెందిన తోట రాజు (30)

జంగారెడ్డిగూడెం: స్థానిక బైపాస్ రోడ్డులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ వినయ్‌కుమార్ తన ఆటోలో స్నేహితుడు తోట రాజును ఎక్కించుకుని పట్టణంలోకి వచ్చి బైపాస్ రోడ్డు మీదుగా తిరిగి ఇంటికి వెళుతున్నాడు. ఈ సమయంలో బైపాస్ రోడ్డులో ఎదురుగా వచ్చిన లారీ వీరి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో వెనుక కూర్చున్న తోట రాజు (30) ఎగిరి రోడ్డుపై పడి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటో డ్రైవర్ వినయ్‌కుమార్ ప్రాణాలతో బయటపడ్డాడు. ఆటో నుజ్జునుజ్జయ్యింది. లారీ ఆగకుండా వెళ్లిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శరీరదానం.. కళాకారుడి ఔన్నత్యం

తాడేపల్లిగూడెం : ఆయన వృత్తిరీత్యా ఆర్టీసీ ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందారు. ప్రవృత్తి కళారంగం. నాటకాలు, సందేశాత్మక నాటికలంటే ఇష్టం. ప్రాచీన కళారూపాలు, సంస్కృతి, సంప్రదాయల పరిరక్షణకు కళాకారులు కారకులని నమ్ముతారు తాడేపల్లిగూడేనికి చెందిన ధవళసత్యం కళామిత్రమండలి కార్యదర్శి కాళ్ల నారాయణరావు. శరీరదానం చేసి ఆదర్శంగా నిలిచారు. మరణానంతరం తన శరీరాన్ని పీఎంఆర్ ట్రస్టు ద్వారా ఏలూరులోని ఆశ్రం ఆస్పత్రికి అప్పగించాలని కోరుతూ నోటరీ చేసిన అంగీకార పత్రాన్ని మంగళవారం మంత్రి మాణిక్యాలరావుకు ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. భార్య, ముగ్గురు కుమారులతో అంగీకార సంతకాలు, పాత్రికేయులు దూసనపూడి సోమసుందర్, చిట్యాల రాంబాబును సాక్షులుగా ఉంచారు. నారాయణరావు నిర్ణయాన్ని మంత్రి మాణిక్యాలరావు అభినందించారు. ప్రాణదానం చేయాలనుకోవడం అభినందనీయమని పలువురు కొనియాడారు.


అంగీకార పత్రాన్ని మంత్రి మాణిక్యాలరావుకు అందిస్తున్న కళాకారుడు కాళ్ల నారాయణరావు

స్వయం సహాయక సంఘాల బలోపేతం లక్ష్యం

మెప్మా మిషన్ డైరెక్టర్ చినతాతయ్య


సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా మిషన్ డైరెక్టర్ చినతాతయ్య

తణుకు: మెప్మా పరిధిలోని ఆయా మండల, మున్సిపాల్టీలో మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసే దిశగా క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని మెప్మా మిషన్ డైరెక్టర్ పి.చినతాతయ్య తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సీఓలు, ఆర్‌పీ, టీఎల్‌టీ, ఎల్‌పీలతో తణుకు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. స్వయం సహాయక సంఘాలతో క్షేత్రస్థాయి అధికారుల సమన్వయం కొరవడిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా రుణాలు పొందుతున్నా సజావుగా వ్యాపారాలు ఏర్పాటు చేయించి వారిలో చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేయాలన్నారు. 2020 నాటికి వార్షిక కుటుంబ ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం డ్వాక్రా సభ్యుల కుటుంబం ఆదాయం ఏడాదికి రూ.84 వేలు ఉండగా దీనిని రూ.1.20 లక్షలకు పెంచేందుకు కృషిచేస్తున్నామని పేర్కొన్నారు.

రూ.5 వేల కోట్ల రుణాలు

ఫ్యామిలీ బిజినెస్ సర్వేలో భాగంగా రాష్ట్రంలోని 20 లక్షల కుటుంబాల్లో 2.80 లక్షల కుటుంబాలకు మాత్రమే నెలకు రూ.10 వేలు ఆదాయం వస్తోందని ఆయన చెప్పారు. 3.60 లక్షల మందికి రూ.2 వేల నుంచి రూ.5 వేలు ఆదాయం సమకూరుతోందన్నారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు రూ.3 వేల కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తుండగా, స్త్రీనిధి ద్వారా రూ.500 కోట్లు, పొదుపు ద్వారా రూ.వెయ్యి కోట్లు, వివిధ కార్పొరేషన్ల ద్వారా రూ.200 కోట్లు మొత్తం రూ.5 వేల కోట్లు రుణాలు ఇస్తున్నాయని చెప్పారు. జిల్లాలో 10 నుంచి 30 వరకు కమ్యూనిటీ కన్సల్టెన్సీలు ఏర్పాటుచేయడమే లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో 300 మందిని ఎంపిక చేసి వారి ద్వారా క్షేత్రస్థాయిలో సంఘాలను సమన్వయం చేసుకుని వ్యాపారాల్లో మెలకువలు నేర్పేందుకు చర్యలు చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవడానికి కృషి చేస్తున్నామని వివరించారు. మెప్మా పీడీ ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




ఇటు ఎండ.. అటు వాన..

మండలంలోని అన్నవరప్పాడు–ఖండవల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై మంగళవారం ఓ దృశ్యం కనువిందు చేసింది. ఒకవైపు ఎండ కాస్తుండగా మరోవైపు వర్షం ఏకధాటిగా కురిసింది. రహదారిపై ప్రయాణించేవారు ఈ దృశ్యాన్ని ఎండలో నిల్చుని కనులారా వీక్షించారు. –పెరవలి

పాలరాతి మూర్తి.. పరశురామునిగా ప్రతీతి



అన్నవరప్పాడులో పరశురామ దేవాలయం



పరశురాముడి విగ్రహం

- అన్నవరప్పాడులో అరుదైన ఆలయం
- ఎంతో మహిమగల దేవుడని భక్తుల నమ్మకం

పెరవలి : మండలంలోని అన్నవరప్పాడులో అరుదైన పరశురాముడి ఆలయం ఉంది. దేశం మొత్తం మీద ఇటువంటి ఆలయం కోల్‌కతలో ఒకటి ఉండగా రెండోది ఇక్కడే ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ ఆలయం 13వ శతాబ్దంలో వెలసినట్టు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ పరశురాముడు పాలరాతి విగ్రహం బుద్ధుడి రూపాన్ని తలపిస్తుండడం విశేషం. ఈ ఆలయంలో వివాహాలు చేసుకున్నవారు నిండు నూరేళ్లు పిల్లాపాపలతో జీవిస్తారని భక్తుల నమ్మకం. ఏటా శ్రీరామనవమికి పరశురాముడి రథోత్సవంను గ్రామంలో ఘనంగా నిర్వహిస్తారు. ఆలయానికి భూములు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోనందున ఆదరణకు నోచుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పరశురాముడు ఎంతో శక్తిమంతుడు అని, పూర్వం గ్రామంలోని ఓ రావిచెట్టు తొర్రలో ఆయన పాలరాతి విగ్రహం లభించగా ఆలయం నిర్మించినట్టు ఆలయ ప్రధానార్చకులు వి.విశ్వనాథం తెలిపారు.

- వన్‌గ్రామ గోల్డ్‌కు విశేష ఆదరణ
- రోజురోజుకు మక్కువ చూపుతున్న మగువలు
- వందల్లో లభ్యమవుతున్న మోడళ్లు
- రూ.వంద నుంచి రూ.40 వేల ధరల్లో రకాలు లభ్యం
- న్యూ ట్రెండ్‌గా సీజడ్ మోడల్


మ్యాజిక్ బ



జి


బంగార
లెక్కలేన
ఇదే వన్


వన్‌గ్రాం గో
లకు ఒకసా
తుంటాయి.
ప్రాంతాలలో
తయారుచేస
పోను.. కు
వుగా ఎగువ
చేసే వన్‌గ్రా
మార్కెట్‌లో
మోడల్ అం
సైజు రాళ్లన
కాంతి పడగ
ఉంటుంది.
40 వేల రూ
ధరల్లో లభి
మహిళలు
ల్లిగూడెం ప
తెలిపారు.



గోదారమ్మకు.. పసుపు పారాణి

సాయంకాలపు సంధ్యా భానుడు గోదారమ్మకు పసుపు పారాణి దిద్దాడు. మబ్బులను కుంచెగ చేసి ఆకాశం సాక్షిగా ఈ వేడుక జరిగింది. ఈ సంబరానికి రాజమహేంద్రవరం–కొవ్వూరు రోడ్డు కం రైలు పెద్దగా నిలిచింది. మంగళవారం సాయంత్రం గోదావరిపై కనిపించిన ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. –కొవ్వూరు





ంగారం..











గేల్‌మను సింగారం

మే.. కానీ.. మేలిమి కాదు.. అయినా ముగువల మనసుకు నచ్చే చెలిమి. అసలు బంగారానికి ఏమాత్రం తీసిపోని
న్ని మోడల్స్‌.. తరుగు, మజూరీ, కేడీఎం చార్జీలు, జీఎస్‌టీ పన్నుల గోలలేదు. రెండు నెలలకే మారిపోయే మోడల్స్‌.
గ్రామ్‌ గోల్డ్‌ మ్యాజిక్‌. మధ్యతరగతి మగువల మనసును దోచే లాజిక్‌. –తాడేపల్లిగూడెం

ోల్డ్‌ ఆభరణాలలో రెండు నెల
రి మోడల్స్‌ మారిపో
ముంబై. కోల్‌కత, జయపూర్‌
ో అధికంగా ఈ ఆభరణాలను
స్తారు. దేశంలో మార్కెట్‌కు
ైట్, దుబాయ్‌ దేశాలకు ఎక్కు
ుతి చేస్తుంటారు. చిన్నరాళ్లతో
ం గోల్డ్‌ ఆభరణాలకు ప్రస్తుతం
డిమాండ్‌ ఉంది. వీటిని సీజడ్‌
ంటారు. అభరణాలలో చిన్న
ు పొదుగుతారు. వీటిపై లైట్ల
గానే మెరుపు అందంగా
ఇవి వంద రూపాయల నుంచి
ూపాయల వరకు అదుబాటు
స్తున్నాయి. అందుకే వీటిపై
ఎక్కువ చూపుతున్నారని తాడేప
ట్టణానికి చెందిన అహరోన్‌







‘చరిత్ర’కు చెదలు



...లమైన ఆర్‌అండ్‌బీ ట్రావెలర్స్‌ బంగ్లా, కార్యాలయం

- శిథిలావస్థలో చారిత్రక కట్టడాలు
- నిర్వహణపై శ్రద్ధచూపని అధికారులు

చారిత్రక కట్టడాలకు చెదలు పట్టి శిథిలావస్థకు చేరాయి. అయినా పట్టించుకున్న నాథులు లేరు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా ఈ కట్టడాలు మట్టిలో కలిసిపోబోతున్నాయి. నియోజకవర్గ కేంద్రం ఉండిలో నాటి బ్రిటీష్‌ పాలకులు నిర్మించిన సబ్‌ రిజిస్ట్రార్‌ కార్యాలయం(1906), ఆర్‌అండ్‌బీ ట్రావెలర్స్‌ బంగ్లా, కార్యాలయం(1908), ఇరిగేషన్‌ సబ్‌ డివిజన్‌ కార్యాలయం (1914) అత్యంత పురాతనమైన కట్టడాలుగా ఖ్యాతి గడించాయి. కాలగర్భంలో కలసి పోనున్న ఈ భవనాలకు మరమ్మతులు నిర్వహించి రేపటి తరాలకు చారిత్రక ఆధారాలను మిగల్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. – ఉండి



చివరిదశలో సబ్‌ రిజిస్ట్రార్‌ కార్యాలయ భవనం



ఇరిగేషన్‌ సబ్‌ డివిజన్‌ కార్యాలయం ఇలా..

26న కలెక్టరేట్ వద్ద నిరసన

ఏలూరు(సెంట్రల్): అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ చేపట్టిన చైతన్య యాత్ర గురువారం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న బాధితులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా సత్వరమే చెల్లించాలని, రూ.20 వేల లోపు కట్టిన సుమారు 13 లక్షల మందికి వెంటనే చెల్లించి, అగ్రిగోల్డ్ ఆస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈనెల 26న కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్లు హాజరుకావాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ పరివార్ ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు ఎం.ప్రసాదర్, వి.ఏసయ్య, ఎస్‌కే మస్తాన్, ఎస్‌కే బాజీ, పి.అప్పారావు, టి.రాంబాబు పాల్గొన్నారు.

సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేయాలి

ఏలూరు (సెంట్రల్): చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి ఫ్యాక్టరీ మూసి వేశారని, నాటి నుంచి కార్మికులు ఉపాధి లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ఫ్యాక్టరీ యాజమాన్యం కాలయాపన చేస్తూ సమస్య పరిష్కారానికి ముందుకు రాకపోవడం అన్యాయమని మంగళవారం పేర్కొన్నారు. యాజమాన్యం మొండి వైఖరిని విడిచి పెట్టి, కార్మికులతో చర్చలు జరిపి ఫ్యాక్టరీ తెరవాలని, కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీపీఎం పూర్తి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు.

కార్మికుల ఈఎస్‌ఐ అమలుకు డిమాండ్

భీమవరం: జిల్లాలో అర్హులైన కార్మికులందరికీ ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.రాజా రామ్మోహన్ రాయ్ డిమాండ్ చేశారు. మంగళవారం భీమవరం సీఐటీయూ కార్యాలయంలో ఆయనతోపాటు రాష్ట్రకమిటీ సభ్యుడు చింతకాయల బాబూరావు విలేకర్లతో మాట్లాడారు. ఈఎస్‌ఐ వర్తించకపోవడంతో అనారోగ్యానికి గురైన కార్మికులు వైద్యం కోసం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని వివరించారు. పెండింగ్ జీతాలు చెల్లించాలని చాగల్లు జైపూర్ సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటించారు. సమస్యను మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం చేయకపోవడం అన్యాయమన్నారు. సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం, సౌకర్యాల కోసం వినియోగించాలని సుప్రీం కోర్టు ఆదేశించినా ప్రభుత్వం పట్టించుకోకుండా ఆ నిధులను దారిమళ్లిస్తోందని ఆరోపించారు. సమావేశంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి బి.వాసుదేవరావు, జేఎన్‌వీ గోపాలన్ పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖలో ఖాళీగా 86 పోస్టులు

కొవ్వూరు: అగ్నిమాపక శాఖలో జిల్లా వ్యాప్తంగా అన్ని కేటగిరీల్లో 288 పోస్టులకు 202 మంది మాత్రమే ఉన్నారని, 86 పోస్టులు భర్తీ కావాల్సి ఉందని జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు తెలిపారు. కొవ్వూరులో గాయత్రీ ఎంటర్‌ప్రైజర్స్ హెయిర్ ఇండస్ట్రీలో అగ్నిప్రమాద ఘటన పరిశీలనార్థం విచ్చేసిన ఆయన స్థానిక అగ్నిమాపక కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. రికార్డుల ప్రకారం రూ.4.5 కోట్లు మేరకు నష్టం వాటిలినట్లు నిర్ధారించామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 13 అగ్నిమాపక కేంద్రాలు, కుక్కునూరులో తాత్కాలిక కేంద్రం నడుస్తున్నాయన్నారు. వీటిలో ఆకివీడు, కుక్కునూరు కేంద్రాలకు అగ్నిమాపక అధికారుల పోస్టులకు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. నల్లజర్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని చెప్పారు. ఆయన వెంట కొవ్వూరు అగ్నిమాపక అధికారి కె.సత్యనందం ఉన్నారు.

29 నాటికి డ్రాఫ్ట్ సర్వీస్ రూల్స్ విడుదల

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పాఠశాల విద్యాశాఖ డ్రాఫ్ట్ సర్వీస్ రూల్స్‌ను ఈ నెల 29కి విడుదల చేస్తామని సర్వీస్ రూల్స్ కన్వీనర్ ఎంవీ సత్యనారాయణ పేర్కొన్నారని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి తెలిపారు. మంగళవారం విజయవాడలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ ప్రకటన చేశారని తెలిపారు.

- ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ విధివిధానాలను సెప్టెంబర్ 30 నాటికి వెలువడనున్నట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

ఇంజినీర్లు కావలెను

- ఇరిగేషన్ శాఖలో సిబ్బంది కొరత
- ముందుకు సాగని పనులు
- సకాలంలో అందని సాగునీరు
- రైతులకు తప్పని ఇబ్బందులు



జంగారెడ్డిగూడెం జలవనరుల శాఖ కార్యాలయం

చింతలపూడి/జంగారెడ్డిగూడెం:

జిల్లా నీటి పారుదల శాఖలో పాలన గాడితప్పింది. పెరిగిన పని ఒత్తిడి, సిబ్బంది కొరతతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జూనియర్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో జిల్లాలో చేపట్టిన సాగునీటి పనులపై ఆ ప్రభావం పడింది. సకాలంలో సాగుకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ఏటా ఖాళీ అవుతున్న పోస్టులు

మెట్ట ప్రాంతంలో వ్యవసాయ సాగుకు అధికంగా చెరువుల నీరే ఆధారం. జిల్లాలో 1,400 సాగునీటి చెరువులున్నాయి. వీటిలో 440 పెద్ద చెరువులు. వీటి విస్తీర్ణం 1.80 లక్షల ఎకరాలు. వీటిలో చాలా వరకూ ఆక్రమణకు గురయ్యాయి. ప్రస్తుతం లక్ష ఎకరాల మేరకు చెరువులు ఉన్నట్టు అంచనా. వీటి నీరు ఆధారంగా లక్ష ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. ఈ చెరువుల పై పని చేయడానికి 80 మంది ఏఈలు అవసరంకాగా, 50 మంది మాత్రమే ఉన్నారు. 30 మంది ఏఈల కొరత ఉంది. 200 మంది లస్కర్లకు 100 మందే ఉన్నారు. మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం ఇరిగేషన్ శాఖలో ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానంలో కొత్తవారికి ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడం వల్ల ఏటా ఖాళీలు పెరిగి పోతున్నాయి. ఇరిగేషన్ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు.

కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలు

జలవనరుల శాఖలో పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి రాశాం. ఏఈలు, లస్కర్ల పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఖరీఫ్‌లో రైతులకు ఇబ్బందులు కలగకుండా లస్కర్లను మూడు నెలల పాటు కాంట్రాక్ట్ పద్ధతిన తీసుకుని సేవలు అందిస్తున్నాం.
– కె.శ్రీనివాస్, ఎస్ఈ, జలవనరుల శాఖ

నీరుగారుతున్న నీరు–చెట్టు

జిల్లాలో నీటి పారుదల శాఖలో క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు, సిబ్బంది కొరత వల్ల ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరు–చెట్టు పథకం నీరుగారి పోతోంది. సాధారణంగా జనవరి నెలలో చెరువు పూడిక తీత పనులకు ఎస్టిమేట్లు సిద్ధం చేసుకుని మార్చిలో పనులు ప్రారంభిస్తే చెరువులకు, రైతులకు ఉపయోగం ఉంటుంది. జిల్లాలో మాత్రం మే నెలలో ఎస్టిమేట్లు తయారు చేసి జూన్ నెలలో చెరువు పూడికతీత పనులు ప్రారంభిస్తున్నారు. మూడేళ్లుగా ఇదే తంతు సాగుతోంది. దీంతో పనులు ప్రారంభించిన వారం రోజుల్లో తొలకరి వర్షాలు ప్రారంభం అవుతుండటంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయి. చెరువుల్లోకి నీరు చేరడంతో పనులను మమ అనిపించి కొందరు అధికారుల అండదండలతో కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిధులను దిగమింగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో జనవరిలోనే చెరువు పూడిక తీత పనులు ప్రారంభిస్తుంటే ఇక్కడ మాత్రం ఆలస్యంగా వర్షా కాలంలో ప్రారంభించి నిధులను దోచుకుంటున్నారని రైతులు విమర్శిస్తున్నారు. సకాలంలో పనులు ప్రారంభించక పోవడంతో జిల్లాలో చేపట్టిన నీరు, చెట్టు పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు సమాచారం. పనుల ఆలస్యానికి సిబ్బంది కొరతే కారణమని ఇరిగేషన్ అధికారులు చెప్పుకొస్తున్నారు. ఒక్కో ఏఈకి మూడు నాలుగు మండలాలు అప్పగించి దాదాపు 40,50 చెరువులు కేటాయిస్తే న్యాయం చేయలేక పోతున్నారు. జిల్లాలో నీరు, చెట్టు పథకంలో 2015–16 సంవత్సరంలో రూ.45 కోట్లు, 2016–17లో రూ.65 కోట్లు, 2017–18లో రూ.75 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీటిలో చాలా పనులు ఏఈల కొరత కారణంగా పూర్తిస్థాయిలో జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి.

నిబంధనలు మీరితే మద్యం షాపుల సీజ్

దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం :

నిబంధనలు మీరి మద్యం విక్రయిస్తే ఆయా షాపులను సీజ్ చేయాలని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో సమావేశం నిర్వహించారు. బెల్టు దుకాణాల పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా, దుకాణాల బయట మద్యం తాగేవారు ఎక్కువగా ఉన్నట్టు చెప్పారు. దుకాణాల వద్ద లూజు విక్రయాలను అరికట్టాలన్నారు. ప్రజల సూచనల మేరకు పర్మిట్ రూమ్‌ల రద్దుకు సీఎం చంద్రబాబును కోరనున్నట్టు చెప్పారు. మద్యం దుకాణాల ఎదుట వినియోగించిన ప్లాస్టిక్ గ్లాసులు కనిపిస్తే షాపులకు తాళం వేయాలని ఎక్సైజ్ సీఐ ఆర్‌బీ పెద్దిరాజును ఆదేశించారు. గూడెంను ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తోపుడు బండ్లు, కిరాణా, పండ్ల వ్యాపారులు, హోటల్స్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి పట్టణ శివారు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో రేవులు ఏర్పాటు చేయాలని, క్రేన్‌ల సాయంతో కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. 7, 9, 11వ రోజుల్లో నిమజ్జనాలను నిర్వహిస్తారన్నారు. లారీలను పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలుపుదల చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు నరిశే సోమేశ్వరరావు. పోతుల అన్నవరం పాల్గొన్నారు. అంతకు ముందు అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.


మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

మినీ రైతు బజార్ల ఏర్పాటుకు చర్యలు

వీరవాసరం: జిల్లాలో రైతు బజార్లు, మినీ రైతు బజార్ల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఏజేసీ హసీం షరీఫ్ తెలిపారు. మండల కేంద్రమైన వీరవాసరంలో మినీ రైతు బజార్ల ఏర్పాటుకు స్థల పరిశీలన నిమిత్తం మంగళవారం ఆయన విచ్చేశారు. రైతులు తమ ఉత్పత్తుల అమ్మకాలు అనువుగా బజార్లు నిర్వహిస్తున్నామని, ప్రజలకు తక్కువ రేట్లకు కూరగాయలు, ఆకుకూరలు లభిస్తాయని అన్నారు. మినీరైతు బజార్లు, రైతు బజార్ల ఏర్పాటుకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాను మోడల్‌గా తీసుకున్నట్టు చెప్పారు. తొలుత తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న ఉపాధి రుణాల ఇంటర్వ్యూలపై ఎంపీడీఓ పి.జగదాంబతో మాట్లాడారు. గణపవరం, అత్తిలి, పెనుమంట్ర, వీరవాసరం, శృంగవృక్షం తదితర ప్రాంతాల్లోనూ రైతు బజార్ల నిర్మాణ ప్రాంతాలను పరిశీలించామన్నారు. భీమవరం, మార్కెట్ కమిటీ సెక్రటరీ సీహెచ్ రాజశేఖర్, అసిస్టెంట్ మెట్టు సునీల్, డిప్యూటీ తహసీల్దార్ దేవరమహేష్ పాల్గొన్నారు.


మార్కెట్ ప్రాంతంలో స్థల పరిశీలన చేస్తున్న షరీఫ్

26న హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

ఏలూరు రూరల్ : జిల్లా సబ్‌జూనియర్ హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు ఈ నెల 26న నిర్వహించనున్నట్టు జిల్లా హ్యాండ్‌బాల్ అధ్యక్ష, కార్యదర్శులు పీఆర్ఎం లెనిన్, టి.కొండలరావు మంగళవారం పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం వద్ద పెదతాడేపల్లి భారతీ విద్యాభవన్ ఆవరణలో మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, 01.01.2002 తర్వాత పుట్టినవారే అర్హులని తెలిపారు. ఈ–సేవ ద్వారా పొందిన వయస్సు ధ్రువీకరణ పత్రంలో హాజరుకావాలని, సమాచారం కోసం పీడీ భాస్కర్‌ను కలవాలని సూచించారు.

పలుకుబడుంటే.. పనైపోద్ది

- మూడేళ్లుగా పడిగాపులు
- కమిటీ కరుణిస్తేనే రుణం మంజూరు
- నిరుద్యోగుల్లో నిరాశ


తణుకు మునిసిపల్ కార్యాలయంలో రుణం కోసం వచ్చిన నిరుద్యోగులు

తణుకు: గతెన్నికల్లో బాబు వస్తే జాబు వస్తుందన్నారు.. నిరోద్యోగ భృతి కల్పిస్తామన్నారు.. అధికారంలోకొచ్చి మూడేళ్లయినా ఆ హామీలు నెరవేరడంలేదు. ఈ పరిస్థితుల్లో దరఖాస్తు చేసిన నిరుద్యోగులకు రుణాలు మంజూరు చేయకుండా టీడీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. పైగా అరకొరగానే రుణాల రాయితీలు విడుదల చేస్తోంది. పలుకుబడి ఉంటేనే రుణం మంజూరయ్యే పరిస్థితి నెలకొంది. అర్హత లుండీ రుణం కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నా జన్మభూమి కమిటీల కరుణ కొరవడటంతో వారికి మొండి చెయ్యే మిగులుతోంది. జిల్లాలోని 48 మండలాలు, ఎనిమిది మునిసిపాలిటీల పరిధిలో 2017–18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాపు కార్పొరేషన్‌కు 59,766, బీసీలు 37,906, ఎస్సీలు 25,954, ఎస్టీలు 3,482, ముస్లిం మైనార్టీలు 3,964, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు 871 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఆయా కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాల కోసం రెండేళ్ల క్రితం నుంచి దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రుణాలు మంజూరు చేయకపోవడంతో అభ్యర్థులు మండల పరిష త్, మునిసిపల్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈనెల 18 నుంచి ము నిసిపాలిటీ, మండల పరిషత్‌ల పరిధిలో ఆయా బ్యాంకర్లు అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి రుణాలకు ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు.

తూతూ మంత్రంగా ఇంటర్వ్యూలు

ప్రభుత్వ రుణాల మంజూరుకు ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేశారు. అధికారపార్టీ నాయకులతోపాటు ఆయా గ్రామ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లతో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియను అప్పజెప్పారు. 2017–18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్లు పదుల్లో దరఖాస్తులు మాత్రం వేలల్లో ఉంటున్నాయి. అభ్యర్థుల ఇంటర్వ్యూలు తూతూమంత్రంగానే నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముందుగానే అధికార పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీల సిఫార్సులతో అభ్యర్థులను ఎంపిక చేసి ఆయా బ్యాంకు మేనేజర్లకు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అన్నీ పూర్తయినా కొందరు బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. దీంతో రుణం కోసం మేళాలు నిర్వహిస్తున్నప్పటికీ అర్హతలున్నా రుణాలు అందక నిరుద్యోగులకు నిరాశ మిగులుతోంది.

రెండేళ్లుగా తిరుగుతున్నా

ఎస్సీ కార్పొరేషన్ రుణం కోసం రెండేళ్లుగా తిరుగుతున్నా. రుణం తీసుకుని ఉపాధి పొందడానికి ఎదురు చూస్తున్నా. రుణమేళాకు వచ్చిన ప్రతిసారీ ఎంతో ఆశగా ఉంటుంది. తర్వాత రాజకీయ నాయకుల సిఫారసు ఉన్నవారికే ప్రాధాన్యతని తెలియడంతో వెనుదిరగాల్సి వస్తోంది.

– టి.నాగేశ్వరరావు, దరఖాస్తుదారుడు, తణుకు

నిరాశే మిగులుతుంది

రుణం కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ, రుణమేళాలు నిర్వహిస్తున్నారు. అయితే రుణాలు మంజూరు కావడం లేదు. ఈ పరిస్థితుల్లో నిరుద్యోగ యువతకు నిరాశే మిగులుతోంది. రుణం కావాలంటే జన్మభూమి కమిటీలు చెప్పాలంటున్నారు. పలుకుబడి ఉంటేనే రుణం వస్తుందని దీంతో అర్థమవుతోంది.

– కె.నరేష్, దరఖాస్తుదారుడు, తణుకు

రుణం అందుతుందా?

జన్మభూమి కమిటీల పెత్తనం, అధికార పార్టీ నాయకుల అనుచరుల హవా వెరసి దరఖాస్తుదారులకు రుణాలు మంజూరయ్యే అవకాశం ప్రశ్నార్థకంగా మారింది. అందరికీ రుణాలు మంజూరయ్యే పరిస్థితి కానరావడంలేదు. కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 9000 యూనిట్లు, బీసీ కార్పొరేషన్‌కు 5,999 యూనిట్లు లక్ష్యంగా నిర్దేశించగా మిగిలిన కార్పొరేషన్లకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించాల్సి ఉంది. వివిధ కార్పొరేషన్ల యూనిట్ విలువ రూ.2 లక్షలు కాగా రాయితీ యాభై శాతం పోను మిగిలిన యాభైశాతం బ్యాంకు రుణంగా కేటాయించాలి. అయితే బ్యాంకర్లు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదు. సబ్సిడీ నిర్ణీత సమయంలో రాకపోవడంతో అటు అభ్యర్థులు, ఇటు బ్యాంకర్లు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు బ్యాంకర్లు సవాలక్ష నిబంధనలు పెడుతున్నారు. గ్యారెంటీ చూపాలని చెబుతున్నారు. కొందరు బ్యాంకర్లు యూనిట్ విలువలో యాభై శాతం డిపాజిట్ చేయాలని ఒత్తిళ్లు తీసుకువస్తున్నారు. డిపాజిట్ చేసే స్తోమత ఉంటే రుణం ఎందుకు తీసుకుంటామని నిరుద్యోగులు వాపోతున్నారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు



సర్టిఫికెట్ అందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ మెర్సి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) స్థానిక గవరవరంలోని సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రారంభమైన రీసెంట్ అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ ద ఫీల్డ్స్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ మ్యాథ్‌మెటిక్స్ అంశంపై సదస్సు మంగళవారంతో ముగిసింది. ఆఖరిరోజు పాండిచ్చేరికి చెందిన స్పెక్ట్రమ్ సొల్యూషన్స్ ప్రతినిధి రోషన్‌కుమార్ సింగ్ మ్యాట్‌ల్యాబ్, విజువల్ ఇక్విషన్స్ తదితర అంశాలపై వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 15 కళాశాలల నుంచి పాల్గొన్న ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.మెర్సి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని గణితశాస్త్ర విభాగాధిపతి కేవెల్ సరస్వతి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి.అన్నపూర్ణ పర్యవేక్షించారు. సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎ.ఏసుబాబు, బులిహార యూనివర్సిటీ ప్రొఫెసర్ జె.శర్వాణన్ పాల్గొన్నారు.

ఇసుక అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ఏలూరు (మెట్రో) : ఇసుకను అధిక ధరలకు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని కలెక్టర్ కాటంనేని భాస్కర్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పోలీసు, మైనింగ్, రవాణా, పంచాయితీ, తదితర శాఖల అధికారులతో జిల్లాలో ఇసుక విక్రయ ధరలపై ఆయన సమీక్షించారు. జిల్లాలో 8 ప్రధాన ప్రాంతాలకు ఆయా ర్యాంపుల నుంచి నిర్ధేశించిన ధరలను రెట్టింపుచేసి ఇసుక రవాణా చేస్తున్నారని తెలిపారు. రెండు యూనిట్లు అనగా 6 క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణాకు ర్యాంపు నుంచి ఏలూరుకు రూ.5,200, భీమవరం రూ.4,400, జంగారెడ్డిగూడెం రూ.4,400, చింతలపూడి 5,200, తణుకు, నల్లజర్ల, తాడేపల్లిగూడెం ప్రాంతాలకు రూ.3 వేలు, హనుమాన్ జంక్షన్ రూ.5,400 ధర నిర్దేశించినట్టు చెప్పారు. నిత్యం విజిలెన్స్, మైనింగ్ ఆయా నిర్మాణ సంస్థల నుంచి ఇసుక రవాణా ధరలను సేకరించి క్రోఢీకరించి అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఉపరవాణా కమిషనర్ సత్యనారాయణమూర్తి, డీఎస్పీ జి.వెంకటేశ్వరరావు, మైనింగ్ శాఖ ఏడీ సీహెచ్ మోహనరావు, డివిజనల్ పంచాయతీ అధికారి అపర్ణ, సీఐ యు.బంగార్రాజు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రాధాన్యత

ఏలూరు (మెట్రో) : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రాధాన్యత ఇచ్చి పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ఎస్పీ ఎం.రవిప్రకాష్‌తో కలిసి ఆర్అండ్‌బీ, రవాణా, పంచాయతీరాజ్, పోలీస్, జాతీయ రహదారులు, సంబంధిత అధికారులతో రోడ్డు భద్రతపై కలెక్టర్ సమీక్షించారు. గత నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2,508 నమోదు చేశారని, జాతీయ రహదారిపై 45 బ్లాక్ స్పాట్స్‌ను, 204 పాట్ హోల్స్‌ను గుర్తించారని తెలిపారు.

రాకపోకలను నియంత్రించండి

గుండుగొలను నుంచి కొవ్వూరు వైపు భారీ వాహనాల రాకపోకల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో భారీ వాహనాలను గుండుగొలను నుంచి రావుపాలెం వైపు, రాజమండ్రి సమీపంలోని దివాన్‌చెరువు నుంచి కొవ్వూరు వైపు వచ్చే వాహనాలను రావుపాలెం మీదుగా మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్‌హెచ్ఎవన్‌లో లారీల పార్కింగ్‌కు ప్రతి 50 కిలో మీటర్లకు ఒక స్థలాన్ని గుర్తించాలన్నారు. రోడ్డు భద్రతపై ముద్రించిన పుస్తకాలను పాఠశాలలకు అందేలా చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా పశ్చిమను నిలిపేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఉపరవాణా కమిషనర్ టి.సత్యనారాయణ మూర్తి, ఆర్అండ్‌బీ ఎస్ఈ నిర్మల, పంచాయతీరాజ్ ఎస్ఈ మాణిక్యం, ట్రాఫిక్ డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ కె.కోటేశ్వరి, డీఈఓ ఆర్ఎస్ గంగాభవాని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై.శ్రీనివాస చౌదరి, డాక్టర్ కె.శ్రీనివాసులు, జాతీయ రహదారి అధికారులు వెంకట రామారావు, జె.వెంకటరత్నం, ఎంఎస్ చింతయ్య, మున్సిపల్ కమిషనర్లు వై.సాయిశ్రీకాంత్, నాగ నరసింహారావు, బీబీ రమణ, వెంకటేశ్వరరావు, సీహెచ్ శేఖర్, బి.నరసింహారావు, నిమ్మలగడ్డ బాలాజీ పాల్గొన్నారు.

కలెక్టర్ కె.భాస్కర్


మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్

మట్టి ప్రతిమలనే పూజిద్దాం



మట్టి ప్రతిమలను వినియోగించాలని కోరుతూ ఏలూరులో ర్యాలీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): గణపతి నవరాత్రి మహోత్సవాల్లో మట్టి ప్రతిమలనే వినియోగించాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు పిలుపునిచ్చారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏలూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ మైలవరపు గురుశర్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో, రసాయన రంగులతో రూపొందించిన గణపతి ప్రతిమలను వినియోగించవద్దని కోరారు. గురుశర్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యం చేయడానికి ఈ నెల 24న 3000 మట్టి గణపతి ప్రతిమలను నగర ప్రజలకు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. మాజీ డిప్యూటీ మేయర్ గుడివాడ రామచంద్రకిషోర్, అన్నాప్రగడ భాస్కరరావు, రమాదేవి, అంజన పాల్గొన్నారు.

50 మి.కిలోల పొగాకు పంటకు అనుమతివ్వాలి

జంగారెడ్డిగూడెం: రానున్న సీజన్‌కు ఎన్ఎల్ఎస్ పరిధిలో 50 మిలియన్ కిలోల పంట పండించేలా అనుమతులు ఇవ్వాలని వర్జీనియా పొగాకు రైతులు పొగాకు బోర్డు చైర్మన్ వెంకటేష్‌ను కోరారు. మంగళవారం స్థానిక వర్జీనియా వేలం కేంద్రంలో జరిగిన సంఘం సమావేశం నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని 5 వేలం కేంద్రాల రైతులు తమ వేలం కేంద్రాల పరిధిలో 2014–15లో 60 మి.కి. పంట నిర్ణయించగా, 2015–16 సీజన్‌లో వర్జీనియా పొగాకు మార్కెట్‌లో మాంద్యం వల్ల 30 మి.కిలోలకు తామే తగ్గించమని అడిగామన్నారు. పాత నిల్వలు ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని, 2016–17 సీజన్‌లో పాత నిల్వలు మార్కెటింగ్ జరిగినట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది 42 మి.కిలోలు పండించేందుకు అనుమతి తీసుకున్నామని, సుమారు 46 మి.కి. పంట పండి ఉండవచ్చని వివరించారు. ఎన్ఎల్ఎస్ ప్రాంతంలో బ్యారన్‌కు కనీసం 40 క్వింటాళ్ల పంట పండించనిదే ఉత్పత్తి వ్యయాలు గిట్టుబాటు కావని, ఒక్కో బ్యారన్‌కు 36 క్వింటాళ్లు పండేలా అనుమతి ఇస్తే ఎన్ఎల్ఎస్ పరిధిలో వచ్చే సీజన్‌కు 50 మి.కి. పంట పండుతుందని తెలిపారు.

నిష్క్రమించే వారికి రూ.5లక్షలు ఇవ్వాలి

సాగు నుంచి నిష్క్రమించే రైతులకు బ్యారన్‌కు రూ.5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. నష్టపరిహారం ఇచ్చిన బ్యారన్ లైసెన్సు రద్దుచేసి పంట ఉత్పత్తిని తగ్గించుకోవచ్చన్నారు. వర్జీనియా పొగాకు సంఘం నాయకులు పి.నరసింహరాజు, ఎస్.వెంకటరావు, కేవీవీఎస్ ప్రకాష్‌రావు, ఎ.గోపాలకృష్ణ, కె.శ్రీనివాసరావు, ఎ.ఈశ్వరుడు, 5 వేలం కేంద్రాల రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉచిత దంతవైద్య శిబిరం



పెనుగొండ ఎంపీపీ మెయిన్ పాఠశాల విద్యార్థులకు పేస్టులు, బ్రష్‌లు పంపిణీ చేసిన ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

పెనుగొండ : ఇన్నర్‌వీల్ క్లబ్, పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో పెనుగొండలోని ఎంపీపీ మెయిన్ పాఠశాలలో మంగళవారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు.రత్నాస్ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ మేడపాటిమురళీ జోగిరెడ్డి, డాక్టర్ షాలినీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా బ్రస్‌లు, పేస్టులు పంపిణీచేశారు. దంత సంర క్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు మేడపాటి సూర్యకుమారి, ఉపాధ్యాయులు జగదీష్ పాల్గొన్నారు.

అధ్వానంగా ఇందిరమ్మ కాలనీ రహదారి



అధ్వానంగా ఉన్న కోడేరులోని ఇందిరమ్మ కాలనీ రోడ్డు

ఆచంట : ప్రభుత్వం కాలనీలు ఏర్పాటు చేయడమేగానీ వాటిలో మౌలిక సదుపాయాల గురించి పట్టించుకోవడం లేదు. దీంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. కోడేరు గ్రామంలో ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రహదారి ఛిద్రమైంది. ఐదేళ్లక్రితం కాలనీ ఏర్పడింది. సుమారు 20 కుటుంబాల ఇక్కడ నివాసం ఉంటున్నాయి కాలనీ ఏర్పడిన మొదట్లో గ్రావెల్ రోడ్డు నిర్మించారు. అదికాస్తా నేడు అధ్వానంగా మారింది. చినుకు పడితే రహదారి చిత్తడిగా మారి కాలనీ వాసులు యాతన పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

అసలే ఇరుకు మలుపు.. అక్కడే గొయ్యి



మార్టేరు కూడలి వద్ద ప్రమాదకరమైన గొయ్యి

పెనుమంట్ర : అది మార్టేరు–తాడేపల్లిగూడెం ప్రధాన రహదారి. మార్టేరు కూడలి వద్ద నరసాపురం కాలువకు చేర్చి ఉన్న ఈరహదారికి ఇక్కడ కొత్తగా వంతెన నిర్మిస్తున్నారు. దీంతో గతంలో ఉన్న చిన్న రహదారి ఇప్పుడు కాలువ తవ్వకంలో మరింత సన్నగా మారిపోయింది. దీంతో ఈ మలుపు వద్ద బస్సులు, లారీలు తప్పుకోవడం అతికష్టమౌతోంది. వాహనాల రద్దీతో నిత్యం సాయంత్రం వేళ ట్రాఫిక్ స్తంభించింపోతోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇక్కడ మలుపులో రహదారిపై పెద్ద గొయ్యి ఏర్పడింది. వాన నీటితో ఈగొయ్యి నిండిపోవడంతో వాహన చోదకులు ఇక్కడ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు ఇక్కడ కనీసం హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని పలువురు ప్రయాణికులు మండి పడుతున్నారు.

కుళ్లు తెగులుతో వరికి తీవ్ర నష్టం

- 50 శాతం సబ్సిడీపై పురుగు మందులను ప్రభుత్వం అందించాలి
- కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్

పెనుగొండ :

వరి పంటకు కుళ్లు తెగులు సోకటంతో పంట ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కౌలు రైతుల సంఘ నాయకులు మండలంలోని దేవ, కొఠాలపర్రు, వడలి గ్రామాల్లో పర్యటించి తెగులు సోకిన పంట పొలాలను పరిశీలించారు. రైతులనుంచి నష్ట వివరాలు సేకరించారు. వరికి తెగులు సోకడంతో మొవ్వ రాలిపోయి కొద్దిరోజులకు దుబ్బు కుళ్లిపోతోందని వివరించారు. వేలాది ఎకరాల్లో వరికి ఈ తెగులు సోకిందన్నారు. ఎకరాకు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకూ ఖర్చు పెట్టి పురుగు మందులు పిచికారీ చేసినా తెగులు నివారణ కావడం లేదన్నారు. నకిలీ పురుగుమందులు వలన తెగులు నివారణ అవడం లేదన్నారు. నకిలీ పురుగు మందులను అరికట్టడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు తగు సూచనలుచేసి, 50 శాతం సబ్సిడీపై రైతులుకు ప్రభుత్వం నుంచి పురుగు మందులు అందించాలని డిమాండ్ చేశారు. సూర్నిడి వెంకటేశ్వరరావు, మన్నే వెంకట్రావు, కడలి పెద్దిరాజు, గుడాల సుబ్రహ్మణ్యం, కానూరి ఏడుకొండలు, సబితి సుందరరావు, జి శ్రీనులుపాల్గొన్నారు.



కొఠాలపర్రులో కుళ్లు తెగులు సోకిన వరి దుబ్బులను చూపుతున్న కౌలు రైతు సంఘం నాయకులు

రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి



పెనుమంట్ర మండలం పొలమూరులో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

పెనుగొండ : రైతులు సాగు ఖర్చు తగ్గించుకోవడానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగంవైపు మళ్లాలని పెనుమంట్ర మండల వ్యవసాయ అధికారి ఎంజేడీ మాధురి అన్నారు. పెనుమంట్ర మండలం పొలమూరులో చంద్రన్న రైతు క్షేత్రంపై రైతులకు క్షేత్ర సందర్శన, శిక్షణ కార్యక్రమంతోపాటు సామూహిక ఎలుక నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఉచితంగా విషపు ఎరను పంపిణీచేశారు. వరిచేలల్లోనే కాకుండా పోరంబోకు భూముల్లోనూ, గట్ల వెంబడి బొరియల్లోనూ విషపు ఎరలను పెట్టాలని సూచించారు. సర్పంచ్ సీహెచ్ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు కె.లక్ష్మణరావు, ఏఈవో ఎన్.సత్యనారాయణ, ఎంపీఈవోలు గంగ, శివ, సురేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనకు కలిసి కదలాలి

పెనుగొండ : ఎలుకల నిర్మూలనకు రైతులు అందరూ సామూహిక చర్యలు చేపట్టాలని ఇలపర్రు సర్పంచ్ కేతా భీముడు అన్నారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇలపర్రు, పెనుగొండ, మునమర్రు, చినమల్లం, రామన్నపాలెం, నడిపూడిలో రైతులకు బ్రోమోడయోలిన్ కలిపిన విషపు ఎరను రైతులకు ఉచితంగా అందచేశారు. వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు మాట్లాడుతూ విషపు ఎరను చిన్న పొట్లాలుగా కట్టి తెరచి ఉన్న ఎలుక కన్నాల వద్ద ఉంచాలని రైతులకు సూచించారు. రైతులు తమ పొలాల వద్దే కాకుండా ఖాళీగా ఉన్న భూములు, ఇతర పోరంబోకు స్థలాలల్లోనూ విషపు ఎరను పెట్టి సామూహిక ఎలుకల నివారణకు సహకరించాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు యాదాల ఆశాజ్యోతి, తోట లక్ష్మీ తాయారు, కుడుపూడి సూర్యభాస్కరరావు, పురుషోత్తం, కేశవరపు రేణుక, ఎంపీటీసీలు , సహకార సంఘాల అధ్యక్షులు, ఎఈఓలు వి.భానుప్రకాశ్, కె.పావని, ఎంపీఈఓలు పి.సురేంద్రకుమార్, ఎ.మనోజ్‌కుమార్, కె.జ్యోతి, ఎం.అనంతసతీష్‌కుమార్, మాకా రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అదనపు చార్జీలు వసూలు చేస్తే చర్యలు

- సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

పోడూరు : గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో నిర్దేశించిన చార్జీల కంటే అదనంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నరసాపురం సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన అధ్యక్షతన పోడూరు, ఆచంట మండలాల ఆహార సలహా కమిటీల సమావేశం జరిగింది. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ డీలర్లు, రేషన్ డీలర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని చెప్పారు. ప్రజలనుంచి ఎలాంటి ఫిర్యాదులు అందినా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే కొత్తగా ఆహార సలహా కమిటీలను నియమిస్తామని సబ్‌కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమావేశంలో డీఎస్‌ఓ ఎన్.సుబ్బరాజు, పోడూరు, ఆచంట తహసీల్దార్లు కె.శ్రీరమణి, కె.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

పోడూరు : ఉద్యోగులకు ఆర్థిక భద్రత ఇవ్వని కాంట్రిబ్యూటరీ (సీపీఎస్) పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వి.ఆశీర్వాదం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుమ్మలూరులో మంగళవారం ఆయన పర్యటించారు. సీపీఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న అసోసయేషన్ ఆధ్వర్యంలో అన్ని ఉద్యోగ సంఘాలతో కలిసి మిలియన్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు ఆశీర్వాదం తెలిపారు. మిలియన్ మార్చ్‌లో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గుమ్మలూరు మెయిన్ పాఠశాలలో ఆయన మిలియన్ మార్చ్ గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోయేషన్ పాలకొల్లు డివిజన్ అధ్యక్షుడు దేవరపు ఏసుబాబు, ఉపాధ్యాయులు కె.సూర్యకుమార్, శాంతాగ్రేస్, నర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.



పోడూరులో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఉద్యోగులు

'సోపానం' అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

పోడూరు : పోడూరు ఇండియన్ బ్యాంకు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌లు, బీసీ ఫెడరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. పోడూరు, మినిమించిలిపాడు, జగన్నాథపురం గ్రామాలకు చెందిన 200 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ ద్వారా హాజరు వేశారు. మండల ప్రత్యేకాధికారి, ఎస్ఎస్ఏ పీఓ డాక్టర్ వి.బ్రహ్మానందరెడ్డి, ఎంపీడీఓ ఎంకే ప్రసన్న, స్థానిక ఇండియన్ బ్యాంకు మేనేజర్ పి.ఉమామహేశ్వరరావు అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ డి.వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ వి.రామ్మోహనరావు, కమిటీ సభ్యులు పెన్మెత్స రామభద్రరాజు పాల్గొన్నారు.

వెండితెర



ఆచంట
కల్యాణచక్రవర్తి : నేనే రాజు నేనే మంత్రి
పెనుగొండ
మినర్వా : జయ జానకి నాయక
వల్లూరు
విజయకృష్ణ : జయ జానకి నాయక

సాక్షి
పశ్చిమగోదావరి | బుధవారం|
ఆగస్టు | 23 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ Forest officers, IBPS PO Exam Material, Previous Papers
➔ NABARD: Officer in Grade A, Grade B Main Exam Call Letter
➔ UG Scholarships 2017 at AICTE, New Delhi

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?

ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్



3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రాహ్మణి

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాశ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete $1/3^{rd}$ of a job. B takes 3 days to complete $1/6^{th}$ of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000





e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
Ans: e

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore$ C = 1000
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A $\Rightarrow \frac{1}{3}^{rd}$ work in 4 days
A $\Rightarrow$ total work in
3 × 4 = 12 days.
B $\Rightarrow \frac{1}{6}^{th}$ work in 3days
B $\Rightarrow$ total work in
6 × 3= 18 days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$
Ans: a

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$
Ans: b

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(\text{B or Y}) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$
Ans: b

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2} x \times \frac{4}{100} = 30$
$\therefore x$ = Rs.500/- ***Ans: c***

15. 6, 7, 16, 51, 208, **?=1045**, 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore$? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3, 5, 8, 12, 17, **? = 23**, 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore$? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***

18. 4, 6, 12, **?=30**, 90, 315, 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore$? = 12 × 2.5 = 30
Ans: d

19. 18, 21, 16, **23**, 12, 25, ?=8
+3 -5 +7 −11 +13 −17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore$? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి





ఓహో.. గులాబి బాల!

ఓహో గులాబి బాలా.. అందాల ప్రేమ మాలా.. అంటూ నిండుగా గులాబీలతో విర బూసిన ఆ చెట్టు పూల ప్రేమికులను ఆకర్షిస్తోంది. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు చిన్న చెట్టే అయినా సుమారు 70 పూలు వికసించి పెరటికే అందాన్ని చేకూర్చింది. ద్వారకా తిరుమల మండలం దేవినేనివారిగూడేనికి చెందిన షేక్ ఇస్మాయిల్ ఇంటి పెరట్లోని గులాబీ చెట్టు పెద్ద పెద్ద పూలతో నిండుగా ఉంది. ఈ చెట్టుకు సహజసిద్ధమైన ఎరువునే వాడుతున్నామని ఇస్మాయిల్ తెలిపారు.

- దేవరపల్లి

హోరాహోరీగా షటిల్ బ్యాడ్మింటన్



పోటీ పడుతున్న క్రీడాకారిణులు

పాలకొల్లు టౌన్ : ఏపీ స్టేట్ మెన్‌అండ్ ఉమెన్ బ్యాడ్మింటన్ పోటీలు స్థానిక కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్‌లో మంగళవారం హోరాహోరీగా సాగాయి. ఈ పోటీల్లో మెన్స్ సింగిల్స్‌లో కేపీ చైతన్య (శ్రీకాకుళం)పై జగదీష్ గెలుపొందారు. ఉమెన్స్ సింగిల్స్‌లో ఎస్.మేఘన (ప.గో.)పై జమునారాణి (కాకినాడ) గెలుపొందారు. అలాగే ఎండీ చాందినీ అషర్‌పై డి.సుధాకల్యాణి, ఐ.ఆకాంక్షపై పి.నిషితా వర్మ, కె.ఇరానీపై ఎ.అక్షిత, కేఎస్ఎస్ దివ్యపై కె.ప్రీతి, శివాని గంగులుపై ఎస్.రోహిణి గాయత్రి, జి.మేఘనపై ఆర్ఎస్ హాసిని, ఎస్.దీపికపై డి.షబానాబేగం విజయం సాధించారు.

రోడ్లు విధ్వంసం



కోట్లు వెచ్చించి రోడ్లు వేస్తుంటే కొందరు ట్రాక్టర్ యజమానులు దమ్ము చక్రాలతో వాటిని ధ్వంసం చేస్తున్నారు. దమ్ము చక్రాలకు ఇనుప బద్ది వేయించకుండానే ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. జిల్లాలో అధికారులు జరిమానా వేసి వదిలేస్తున్నారే తప్ప రహదారుల భద్రతపై దృష్టి పెట్టడం లేదు. చేల దమ్ముల సీజన్‌లో ట్రాక్టర్ యజమానులకు అవగాహన కల్పిస్తే కొంత మేరైనా రోడ్లు పాడవకుండా ఉంటాయి. ఏలూరు శివారు వెంకటాపురం పంచాయతీ పరిధిలో పోణంగి రోడ్డులో దమ్ము చక్రాల ట్రాక్టర్ రోడ్డును విధ్వంసం చేస్తున్న దృశ్యమిది.

- ఫొటోగ్రాఫర్ / సాక్షి, ఏలూరు

SAKSHI MEDIA GROUP

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో
క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం : క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు : 9010203717.

పశ్చిమగోదావరి | బుధవారం | ఆగస్టు | 23 | 2017

సాక్షి



ఇటు ఎండ.. అటు వాన..

మండలంలోని అన్నవరప్పాడు–ఖండవల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై మంగళవారం ఓ దృశ్యం కనువిందు చేసింది. ఒకవైపు ఎండ కాస్తుండగా మరోవైపు వర్షం ఏకధాటిగా కురిసింది. రహదారిపై ప్రయాణించేవారు ఈ దృశ్యాన్ని ఎండలో నిల్చుని కనులారా వీక్షించారు. –పెరవలి

పాలరాతి మూర్తి.. పరశురామునిగా ప్రతీతి

- అన్నవరప్పాడులో అరుదైన ఆలయం
- ఎంతో మహిమగల దేవుడని భక్తుల నమ్మకం



అన్నవరప్పాడులో పరశురామ దేవాలయం



పరశురాముడి విగ్రహం

పెరవలి : మండలంలోని అన్నవరప్పాడులో అరుదైన పరశురాముడి ఆలయం ఉంది. దేశం మొత్తం మీద ఇటువంటి ఆలయం కోల్‌కతలో ఒకటి ఉండగా రెండోది ఇక్కడే ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ ఆలయం 13వ శతాబ్దంలో వెలసినట్టు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ పరశురాముడు పాలరాతి విగ్రహం బుద్ధుడి రూపాన్ని తలపిస్తుండడం విశేషం. ఈ ఆలయంలో వివాహాలు చేసుకున్నవారు నిండు నూరేళ్లు పిల్లాపాపలతో జీవిస్తారని భక్తుల నమ్మకం. ఏటా శ్రీరామనవమికి పరశురాముడి రథోత్సవంను గ్రామంలో ఘనంగా నిర్వహిస్తారు. ఆలయానికి భూములు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టింకోనందున ఆదరణకు నోచుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పరశురాముడు ఎంతోశక్తిమంతుడు అని, పూర్వం గ్రామంలోని ఓ రావిచెట్టు తొర్రలో ఆయన పాలరాతి విగ్రహం లభించగా ఆలయం నిర్మించినట్టు ఆలయ ప్రధానార్చకులు వి.విశ్వనాథం తెలిపారు.

- వన్‌గ్రామ గోల్డ్‌కు విశేష ఆదరణ
- రోజురోజుకు మక్కువ చూపుతున్న మగువలు
- వందల్లో లభ్యమవుతున్న మోడళ్లు
- రూ.వంద నుంచి రూ.40 వేల ధరల్లో రకాలు లభ్యం
- న్యూ ట్రెండ్‌గా సీజడ్ మోడల్

మ్యాజిక్ బంగారం..





జిగేల్‌మను సింగారం

బంగారమే.. కానీ.. మేలిమి కాదు.. అయినా మగువల మనసుకు నచ్చే చెలిమి. అసలు బంగారానికి ఏమాత్రం తీసిపోని లెక్కలేనన్ని మోడల్స్.. తరుగు, మజూరీ, కేడీఎం చార్జీలు, జీఎస్‌టీ పన్నుల గోలలేదు. రెండు నెలలకే మారిపోయే మోడల్స్. ఇదే వన్‌గ్రామ్ గోల్డ్ మ్యాజిక్. మధ్యతరగతి మగువల మనసును దోచే లాజిక్. –తాడేపల్లిగూడెం

వన్‌గ్రాం గోల్డ్ ఆభరణాలలో రెండు నెలలకు ఒకసారి మోడల్స్ మారిపోతుంటాయి. ముంబై. కోల్‌కత, జయపూర్ ప్రాంతాలలో అధికంగా ఈ ఆభరణాలను తయారుచేస్తారు. దేశంలో మార్కెట్‌కు పోను.. కువైట్, దుబాయ్ దేశాలకు ఎక్కువగా ఎగుమతి చేస్తుంటారు. చిన్నరాళ్లతో చేసే వన్‌గ్రాం గోల్డ్ ఆభరణాలకు ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉంది. వీటిని సీజడ్ మోడల్ అంటారు. అభరణాలలో చిన్న సైజు రాళ్లను పొదుగుతారు. వీటిపై లైట్ల కాంతి పడగానే మెరుపు అందంగా ఉంటుంది. ఇవి వంద రూపాయల నుంచి 40 వేల రూపాయల వరకు అదుబాటు ధరల్లో లభిస్తున్నాయి. అందుకే వీటిపై మహిళలు ఎక్కువ చూపుతున్నారని తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన అహరోన్ తెలిపారు.



















గోదారమ్మకు.. పసుపు పారాణి

సాయంకాలపు సంధ్యా భానుడు గోదారమ్మకు పసుపు పారాణి దిద్దాడు. మబ్బులను కుంచెగ చేసి ఆకాశం సాక్షిగా ఈ వేడుక జరిగింది. ఈ సంబరానికి రాజమహేంద్రవరం–కొవ్వూరు రోడ్డు కం రైలు పెద్దగా నిలిచింది. మంగళవారం సాయంత్రం గోదావరిపై కనిపించిన ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. –కొవ్వూరు



‘చరిత్ర’కు చెదలు



శిథిలమైన ఆర్‌అండ్‌బీ ట్రావెలర్స్ బంగ్లా, కార్యాలయం

- శిథిలావస్థలో చారిత్రక కట్టడాలు
- నిర్వహణపై శ్రద్ధచూపని అధికారులు

చారిత్రక కట్టడాలకు చెదలు పట్టి శిథిలావస్థకు చేరాయి. అయినా పట్టించుకున్న నాథులు లేరు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా ఈ కట్టడాలు మట్టిలో కలిసిపోబోతున్నాయి. నియోజకవర్గ కేంద్రం ఉండిలో నాటి బ్రిటీష్ పాలకులు నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం(1906), ఆర్అండ్‌బీ ట్రావెలర్స్ బంగ్లా, కార్యాలయం(1908), ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయం (1914) అత్యంత పురాతనమైన కట్టడాలుగా ఖ్యాతి గడించాయి. కాలగర్భంలో కలసి పోనున్న ఈ భవనాలకు మరమ్మతులు నిర్వహించి రేపటి తరాలకు చారిత్రక ఆధారాలను మిగల్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. – ఉండి



చివరిదశలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం



ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయం ఇలా..